# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జనం ప్రజాశ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 283, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ గురువారం -13 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## ఆదాయం లేదు... బాబు నోట అదే మాట!

### ఎంత చేసినా ఇంకా ఆదాయం మాత్రం మెరుగుపడలే : చంద్రబాబు

- కేంద్రం నుంచి నిధులు తెచ్చుకోవడానికి మార్చి 31 చివరి గడువు
- ఆదాయం విషయంలో ఇతర రాష్ట్రాల కంటే కూడా వెనకబడి ఉన్నాం
- ఏపీ ఆర్థికంగా ఇబ్బందులలో ఉందని దానిని అధిగమించేందుకు అధికారులు పూర్తి సాయం అందించాలి
- ఏపీ బడ్జెట్ దాంతో టీడీపీ కూటమి ప్రభుత్వం నిధులు ఏ విధంగా సమకూర్చుకుంటుంది



వివరా

కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ వంటి కార్యక్రమం చేపట్టిందని రాష్ట్రాలకు అందులో నుంచి నిధులు ఏ మేరకు వివిధ కార్యక్రమాల కోసం వస్తాయన్నది చూడాలని ముఖ్యమంత్రి సూచించారు. అదే విధంగా ఇంకా అనేక కేంద్ర పథకాలు ఉన్నాయని వాటిని కూడా పరిశీలించి తగిన విధంగా ఏపీకి నిధులు తేవాలని అన్నారు.

అమరావతి : ఏపీలో గడచిన ఎనిమిది నెలలుగా ఎంత చేసినా ఇంకా ఆదాయం మాత్రం మెరుగుపడ లేదని చంద్రబాబు చెప్పారు. ఆదాయం విషయంలో ఇతర రాష్ట్రాల కంటే కూడా వెనకబడి ఉన్నామని ఆయన అన్నారు. ప్రభుత్వం సమర్థంగానే ఉంది. పాలన సాఫీగానే సాగుతోంది. కానీ ఆదాయం మాత్రం తక్కువగా రావడానికి కారణం గత వైసీపీ ప్రభుత్వం చేసిన మిగతా..2లో

## ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



2

- రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచితాలు మంచి పద్ధతి కాదన్న సుప్రీంకోర్టు
- ఉచితాలు ఇస్తుండటంతో ప్రజలు కష్టపడి పనిచేసేందుకు ఇష్టపడటం లేదని వ్యాఖ్య
- ప్రజలను దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని సూచన

## ఆ గ్రామాలపై సీఎం స్పెషల్ ఫోకస్.. సమస్యల పరిష్కారం దిశగా అడుగులు



వివరాలు 2లో..

- జయనగరం జిల్లా సాలూరు నుంచి సరిగ్గా 50 కిలోమీటర్ల దూరం
- ఈ మధ్య కొటియా గ్రామాల్లో అభివృద్ధి పనులను ఒడిశా అడ్డుకుంది
- ఒడిశా ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని భావిస్తున్నారు

అమరావతి : ఆంధ్రా - ఒడిశా సరిహద్దులో కొటియా గ్రామాలపై ఏపీ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఈ మధ్య కొటియా గ్రామాల్లో అభివృద్ధి పనులను ఒడిశా అడ్డుకుంది. ఈ సమస్య మళ్లీ పునరావృతం కాకూడదన్న ఉద్దేశంతో.. మంత్రి గుమ్మడి సంధ్యారాణి మ్యాటర్‌ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఒడిశా ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని భావిస్తున్నారు చంద్రబాబు. కొటియా గ్రామాలు.. కొండలపై ప్రశాంతంగా కొలువుదీరిన గిరిశిఖర గ్రామాలు.. నిజానికి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రాంతాలు.. మిగతా..2లో

## దక్షిణాది రాష్ట్రాల ఆలయాల సందర్శన అనేది పూర్తిగా నా వ్యక్తిగత అంశం: పవన్ కల్యాణ్



2

- దక్షిణాది రాష్ట్రాల్లోని పుణ్యక్షేత్రాల సందర్శనకు బయల్దేరిన పవన్
- కేరళలోని అగస్త్య ఆలయం సందర్శన
- తన తాజా పర్యటనకు రాజకీయాలతో సంబంధంలేదని స్పష్టీకరణ

## కృష్ణా జిల్లాపై బర్డ్ ఫ్లూ పంజా... ఒకే పౌల్ట్రీ ఫామ్ లో 11 వేల కోళ్లు మృతి



2

తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపుతున్న బర్డ్ ఫ్లూ

ఉన్నతాధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్

చనిపోయిన కోళ్ల శాంపిల్స్ ను ల్యాబ్ కు పంపించాలని ఆదేశం

## పాకిస్థాన్ లో నాకు మరణశిక్ష విధించాలని చూస్తున్నారు.. జుకర్ బర్గ్ సంచలన వ్యాఖ్యలు!



2

ఎవరో ఫేస్‌బుక్ లో పెట్టిన పోస్టులకు తనకు మరణశిక్ష విధించాలని చూస్తున్నారన్న మెటా సీఈఓ

ఇటీవల జో రోగన్ పాడ్‌కాస్ట్ లో పాల్గొన్న జుకర్ బర్గ్

ఈ సందర్భంగా పాక్ లో ఫేస్‌బుక్ పై నమోదైన దావా గురించి వెల్లడి

## 12వ తేదీ వచ్చినా ఇంకా జీతాలు చెల్లించలేదు: హరీశ్ రావు



2

- హెూంగార్డులకు ఇంకా జీతాలు చెల్లించలేదన్న హరీశ్ రావు
- 16 వేలకు పైగా హెూంగార్డులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన
- వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్

## ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు కౌంట్ డౌన్

### రసవత్తరంగా నల్లగొండ -ఖమ్మం -వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక..!

- ఎన్నికలకు నెల రోజులు కూడా లేకపోవడంతో అభ్యర్థులు ప్రచారాన్ని స్పీడప్
- ప్రధాన రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలపై సీరియస్‌గానే దృష్టి పెట్టాయి
- ఫిబ్రవరి 11న స్క్రూట్నీ, 13వ తేదీన ఉపసంహరణ, ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించి మార్చి 3న ఫలితాలు




తెలంగాణలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు కౌంట్ డౌన్ మొదలైంది. ఇవాళ్టితో నామినేషన్ల స్వీకరణ ముగియనుంది. ఫిబ్రవరి 27న ఎన్నికల జరగనున్నాయి. మార్చిన 3న ఫలితాలను ప్రకటించనున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలపై సీరియస్‌గానే దృష్టి పెట్టాయి. ఇక, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితం ఎలా ఉంటుందోనన్న ఉత్కంఠదనల్గొండ %-% ఖమ్మం %-% వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నిక రసవత్తరంగా మారింది.

## శైవక్షేత్రాల్లో ఉపవాసం ఉండే భక్తులకు ఉచితంగా పండ్లు, అల్పాహారం పంపిణీ చేయాలి: కొండా సురేఖ



పండుగ కోసం అన్ని శైవ క్షేత్రాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాలన్న మంత్రి

భక్తులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచన

ఆలయాల వద్ద మద్యం అమ్మకాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం

హైదరాబాద్ : మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉపవాసం ఉండే భక్తులకు అన్ని శైవక్షేత్రాల్లో ఉచితంగా పండ్లు, అల్పాహారం పంపిణీ చేయాలని మిగతా..2లో

## అందుకే రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారు: కవిత



2

- వరంగల్‌లో రాహుల్ గాంధీ ఇచ్చిన రైతు డిక్లరేషన్ అమలు కాలేదని విమర్శ
- ఇక్కడి కాంగ్రెస్ నాయకులను ప్రజలు విశ్వసించలేదని వ్యాఖ్య
- సోనియా, రాహుల్, ప్రియాంక వచ్చి చిలుకపలుకులు పలికారని విమర్శ

## ప్రజల కోసం బటన్లు నొక్కిన మనకే ఈ పరిస్థితి వస్తే...!: జగన్



2లో

చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా వైసీపీ పాలన సాగిందన్న జగన్

జగన్ 2.0లో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని హామీ

ప్రజలను మోసం చేసిన చంద్రబాబు చీటర్ కాదా? అని ప్రశ్న

అమరావతి : వైసీపీ అధినేత జగన్ వివిధ జిల్లాల నేతలతో సమావేశమవుతున్న సంగతి తెలిసిందే. ఈరోజు ఉమ్మడి గుంటూరు జిల్లా నేతలతో భేటీ అయ్యారు. మిగతా..2లో

## జనంలోకి కేసీఆర్.. సుదీర్ఘ విశ్రాంతికి సెలవు!

### తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి

- ఎన్నికలకు రంగం సిద్ధం అవుతుండటంతో జనం మధ్యకు రావాలని నిర్ణయం
- గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పూర్తిగా సైలెంట్ మోడ్ లోకి వెళ్లిన బీఆర్ఎస్ అధినేత
- మరోవైపు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కుల గణన కూడా వివాదాస్పదమవుతోందని బీఆర్ఎస్ అంచనా వేస్తోంది
- కేసీఆర్ బయటకు వచ్చి ప్రజా సమస్యలపై తమకు సూచనలు సలహాలు ఇవ్వాల్సిందిగా కవ్విస్తోంది
- రైతు, బీసీ భేరి నిర్వహణకు కేసీఆర్ ప్లాన్ చేస్తున్నట్లు తెలియడంతో గులాబీ పార్టీలో జోష్



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కొన్నాళ్లు సమయం ఇవ్వాలని భావించిన మాజీ సీఎం కేసీఆర్.. ఆ టైమ్ అయిపోయిందని భావిస్తున్నారట. సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తికావడం, స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం అవుతుండటంతో జనం మధ్యకు రావాలని నిర్ణయం తీసుకున్నారని సమాచారం. మిగతా..2లో

# ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

అమరావతి : ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఉచిత పథకాలు ఇవ్వడం ఏమాత్రం మంచిది కాదని, వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడటం లేదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులైన వారికి ఆశ్రయం కల్పించాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈరోజు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం ఉచితాలపై పైవిధంగా వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలు ప్రకటించే పద్ధతి మంచిది కాదని పేర్కొంది. దురదృష్టవశాత్తూ వీటి కారణంగా ప్రజలు కష్టపడి పనిచేసేందుకు ఆసక్తి చూపడం లేదని అభిప్రాయపడింది. ఉచిత రేషన్, డబ్బులు అందుతున్నాయని... ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతో ఇలా జరుగుతోందని వ్యాఖ్యానించింది. ప్రజలకు సౌకర్యాలు అందించాలనే ప్రభుత్వాల ఉద్దేశాలు మంచివేనని, కానీ వారిని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని సూచించింది. కేంద్ర ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి సుప్రీంకోర్టుకు తెలిపారు. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు యోచిస్తున్నట్లు వెల్లడించారు. అయితే, ఈ పేదరిక నిర్మూలన మిషన్ ఎంత కాలం పని చేస్తుందో తెలియజేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 6 వారాలకు వాయిదా వేసింది.

## దక్షిణాది రాష్ట్రాల ఆలయాల సందర్శన అనేది పూర్తిగా నా వ్యక్తిగత అంశం: పవన్ కల్యాణ్

అమరావతి : ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దక్షిణాది రాష్ట్రాల్లోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రాల సందర్శనకు బయల్దేరిన సంగతి తెలిసిందే. ఈ ఉదయం కేరళలోని చొట్టనిక్కరలో ఉన్న అగస్త్య ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. దక్షిణాది రాష్ట్రాల ఆలయాల సందర్శన అనేది పూర్తిగా తన వ్యక్తిగత అంశం అని స్పష్టం చేశారు. తన తాజా పర్యటనకు, రాజకీయాలకు సంబంధం లేదని అన్నారు. ఇది వ్యక్తిగత పర్యటన అని, నాలుగున్నరేళ్ల కిందట చెల్లించుకోవాల్సిన మొక్కుల కోసం ఈ పుణ్యక్షేత్రాల సందర్శనకు వచ్చానని పవన్ కల్యాణ్ వెల్లడించారు. తన ఆరోగ్యం సహకరించకున్నా వచ్చానని తెలిపారు. కాగా, ఈ ఆధ్యాత్మిక పర్యటనలో పవన్ వెంట ఆయన తనయుడు అకిరా నందన్, సన్నిహితుడు, టీటీడీ బోర్డు మెంబర్ ఆనంద్ సాయి కూడా ఉన్నారు.

## 12వ తేదీ వచ్చినా ఇంకా జీతాలు చెల్లించలేదు: హరీశ్ రావు

హైదరాబాద్ : ఈ నెలలో 12 రోజులు గడుస్తున్నా హెూంగార్డులకు ప్రభుత్వం జీతాలు చెల్లించలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ప్రభుత్వ తీరు వల్ల రాష్ట్రంలోని 16 వేలకు పైగా హెూంగార్డులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అన్నారు. పిల్లల ఫీజులు, ఇంటి అద్దెలు, రోజువారీ ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని చెప్పారు. పథకాల్లో కోతలు, జీతాలు చెల్లించకుండా వాతలు అని ఎద్దేవా చేశారు. హెూంగార్డులకు ఇంత వరకు జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని హరీశ్ రావు విమర్శించారు. చేతిలో చిల్లిగవ్వలేక హెూంగార్డులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈఎంఐలు చెల్లించకపోవడంతో బ్యాంకు వాళ్లు ఫోన్లు చేసి నిలదీసే పరిస్థితి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతోందని చెప్పారు. దీనికి ముఖ్యమంత్రి ఏం సమాధానం చెపుతారని ప్రశ్నించారు. ఇది ప్రజా పాలన కాదని, ప్రజా వ్యతిరేక పాలన అని అన్నారు. హెూంగార్డులకు వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## అందుకే రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారు: కవిత

హైదరాబాద్ : ఇచ్చిన హామీలపై ప్రజలు నిలదీస్తారనే భయంతోనే రాహుల్ గాంధీ తన వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఆయనకు వరంగల్ వచ్చే ధైర్యం లేకుండా పోయిందన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో జాగృతి మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వరంగల్‌లో రాహుల్ గాంధీ ఇచ్చిన రైతు డిక్లరేషన్ అమలు కాలేదని ఆమె అన్నారు. ఇచ్చిన మాటను తప్పితే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు ఎక్కడా తిరగలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇక్కడి కాంగ్రెస్ నాయకులను ప్రజలు విశ్వసించడం లేదని, అందుకే ఢిల్లీ నుండి నాయకులను తీసుకువచ్చి ప్రచారం చేయించారని ఎద్దేవా చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వచ్చి చిలుకపలుకులు పలికారన్నారు. తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి ముఖం చూసి ఓట్లు వేయలేదని, ఢిల్లీ నేతల ముఖం చూసి ఓట్లు వేశారన్నారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు దాటినా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో నేరాలు 20 శాతం పెరిగాయని ఆమె అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఎక్కడో ఒకచోట మతకల్లోలాలు చోటు చేసుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు భద్రత కోసం కూడా పోరాటం చేయాల్సి రావడం బాధాకరమన్నారు. కేసీఆర్ మీద అక్కసుతో కేసీఆర్ కిట్‌లను నిలిపివేశారని ఆరోపించారు. ఉచిత బస్సు ప్రయాణం అంటూ బస్సుల సంఖ్య తగ్గించారని విమర్శించారు.ద

## ప్రజల కోసం బటన్లు నొక్కిన మనకే ఈ పరిస్థితి వస్తే...!: జగన్

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2019-24 మధ్య జగన్ 1.0 ప్రభుత్వం నడిచిందని... చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా వైసీపీ పాలన సాగిందని... లంచాలకు తావు లేకుండా రూ. 2.71 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల అకౌంట్లలోకి వేశామని తెలిపారు. జగన్ 2.0లో ప్రతి కార్యకర్తకు తోడుగా ఉంటామని... ప్రతి కార్యకర్త ఇంటికి పెద్దన్నగా అండగా ఉంటానని జగన్ చెప్పారు. మరో 25 నుంచి 30 ఏళ్లు తాను రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. వైసీపీ పాలనలో రెండేళ్లు కోవిడ్ ఉందని... అందుకే కార్యకర్తలకు చేయాల్సింది చేయలేకపోయామని చెప్పారు. టీడీపీ నేతలు గ్రామాల్లోకి, ఇంటింటికి వెళ్లే పరిస్థితి లేదని జగన్ అన్నారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ అని చెప్పుకున్నారని... ఇప్పుడు అది బాబు షూరిటీ-మోసం గ్యారంటీ అయిందని చెప్పారు. రాష్ట్రంలో స్కామ్ లు తప్ప మరేమీ జరగడం లేదని అన్నారు. దోచుకోవడం, పంచుకోవడం, దాచుకోవడం తప్ప మరేమీ లేదని విమర్శించారు. యథేచ్ఛగా పేకాట క్లబ్ లు నడుస్తున్నాయని, ఇసుక, లిక్కర్ స్కాంలు చేస్తున్నారని మండిపడ్డారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించేవారిని, అన్యాయాలు చేసేవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని వార్నింగ్ ఇచ్చారు. తప్పు చేసిన వారిని చట్టం ముందు నిలబెడతామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో మరిన్ని దొంగ కేసులు పెడతారని, అరెస్ట్ లు చేస్తారని అన్నారు. రాబోయే మన ప్రభుత్వంలో అందరికీ దగ్గరుండి మేలు చేస్తానని జగన్ చెప్పారు. మొన్నటి స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ రెండే మున్సిపాలిటీలు గెలిచిందని... మనం గట్టిగా తుమ్మి ఉంటే ఆ రెండు కూడా పోయేవని చెప్పారు. ఇప్పుడు టీడీపీ తప్పుడు సంప్రదాయాలకు పాల్పడుతోందని అన్నారు. ప్రజలను మోసం చేసిన చంద్రబాబు చీటర్ కాదా? ఆయనపై 420 కేసు పెట్టకూడదా? అని ప్రశ్నించారు. మొన్నటి ఎన్నికల్లో వైసీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయని... 10 శాతం ఓట్లు తగ్గడానికి కారణం తాను వాళ్ల మాదిరి అబద్ధాలు చెప్పకపోవడమేనని అన్నారు. ప్రజల కోసం బటన్లు నొక్కిన మనకే ఈ పరిస్థితి వస్తే... ప్రజలను మోసం చేసి, ఇచ్చిన మాటను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వంలోని వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. మళ్లీ రాబోయేది మన ప్రభుత్వమేనని, అందరూ ధైర్యంగా ఉండాలని చెప్పారు.

## శైవక్షేత్రాల్లో ఉపవాసం ఉండే భక్తులకు ఉచితంగా పండ్లు, అల్పాహారం పంపిణీ చేయాలి: కొండా సురేఖ

మొదటి పేజి తరువాయి



తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. అన్ని శైవక్షేత్రాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. మహా శివరాత్రి ఏర్పాట్లపై దేవాదాయ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే వేములవాడ, కాళేశ్వరం, కీసర, ఏడుపాయలు, రామప్ప, మేళ్లచెరువు, పానగల్లు, పాలకుర్తి, వేయిస్థంభాల గుడి, కాశీబుగ్గ శివాలయం, భద్రకాళి తదితర ఆలయాల్లో అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయాల వద్ద ఎక్కడా మద్యం అమ్మకాలు జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేకంగా గస్తీని ఏర్పాటు చేయాలన్నారు. అన్ని ఆలయాలను సమన్వయం చేసుకోవడానికి హైదరాబాద్‌లో ఎండోమెంట్ కమిషనరేట్‌లో కంట్రోల్ రూంను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గోదావరి, ఇతర నదీ పరీవాహక ప్రాంతాల్లో ఉన్న ఆలయాల్లో నదీ హారతి కార్యక్రమం చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించాలని, అందుకు జిల్లా కలెక్టర్లు, స్థానిక అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు.

# ఆదాయం లేదు...బాబు నోట అదే మాట !

మొదటి పేజి తరువాయి



విద్వంసమే అని చంద్రబాబు చెప్పారు. / ఆ అయిదేళ్ళ కాలం నాటి పరిస్థితులే ఈ రోజుకీ వెంటాడుతునాయని అన్నారు. అందుకే ఎంత చేసినా కూడా ఇంకా ఏపీ ముందుకు సాగడంలేదు ఆర్థిక పరిపుష్టి అన్నది లేకుండా పోయింది అని అన్నారు. ఆదాయ మార్గాలని ఇంకా పెంచుకోవాల్సిన అవసరం ఉందని మంత్రులు కార్యదర్శుల సదస్సులో బాబు చెప్పారు. ఇందు కోసం కేంద్రం వైపు చూడాలని అన్నారు కేంద్రం వద్ద రావాల్సిన నిధులు ఏమైనా ఉన్నాయా అన్నది ఒక్కో శాఖ కార్యదర్శి సమగ్రమైన పరిశీలన చేయాలని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చుకోవడానికి మార్చి 31 చివరి గడువు అని. దాంతో ఈ ఆర్థిక సంవత్సరం ముగుస్తోంది అని ఆయన చెప్పారు. వివిధ శాఖల నుంచి ఎంత ఆదాయం వస్తుంది, రాష్ట్రాలకు ఏ ఏ పథకాల కింద కేంద్రం నిధులు కేటాయిస్తోంది అన్నది చూసుకుని మరీ తీసుకుని వచ్చే బాధ్యత కార్యదర్శులు ఉన్నతాధికారులు తీసుకోవాలని బాబు కోరారు. అవసరం అయితే తాను ఇవ్వాల్సిన సహకారం అందిస్తాను అని ఆయన హామీ ఇచ్చారు. అంతే కాదు టీడీపీకి చెందిన ఎంపీల సాయం కూడా ఉంటుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ వంటి కార్యక్రమం చేపట్టిందని రాష్ట్రాలకు అందులో నుంచి నిధులు ఏ మేరకు వివిధ కార్యక్రమాల కోసం వస్తాయన్నది చూడాలని ముఖ్యమంత్రి సూచించారు.

అదే విధంగా ఇంకా అనేక కేంద్ర పథకాలు ఉన్నాయని వాటిని కూడా పరిశీలించి తగిన విధంగా ఏపీకి నిధులు తేవాలని అన్నారు. కేవలం మార్చి 31తోనే ఇది అయిపోయింది అని కాకుండా ఏప్రిల్ నుంచి మొదలయ్యే కొత్త ఆర్థిక సంవత్సరంలో కూడా ఇదే రకమైన కృషి అవసరమని చంద్రబాబు చెప్పారు. ఏపీ ఆర్థికంగా ఇబ్బందులలో ఉందని దానిని అధిగమించేందుకు అధికారులు పూర్తి సాయం అందించాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఇక ఏప్రిల్ నుంచి అధికారులు గ్రామలకు వెళ్ళాలని అక్కడ ప్రజలతో మమేకం కావాలని ఆ విధంగా వారి సమస్యలను చూడాలని ఫస్ట్ ఇంఫర్మేషన్ గా గ్రౌండ్ లెవెల్ లో జరిగే వాటిని తెలుసుకుని రావాలని బాబు కోరారు.

మొత్తానికి చూస్తే చంద్రబాబు ఆదాయం లేదని చెబుతూనే కేంద్రం నుంచి వచ్చే నిధులను ఒక్క పైసా కూడా వదలకుండా ఒడిసిపట్టాలని అధికారులకు సూచిస్తున్నారు. మరి వచ్చేది ఏపీ బడ్జెట్ దాంతో టీడీపీ కూటమి ప్రభుత్వం నిధులు ఏ విధంగా సమకూర్చుకుంటుంది అన్నది చూడాల్సిందే అంటున్నారు.

# ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు కౌంట్ డౌన్

మొదటి పేజి తరువాయి




పీఆర్టీయూ, యూటీఎఫ్, టీపీయూఎస్ సంఘాల మధ్య పోటీ వాడివేడిగా సాగుతోంది. సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకునేందుకు యూటీఎఫ్ ప్రయత్నిస్తుండగా, ఈ సారైనా గెలిచి కోల్పోయిన స్థానాన్ని నిలబెట్టుకోవాలని పీఆర్టీయూ పావులు కదుపుతోంది. మరో వైపు ఎలాగైనా బోణీ కొట్టాలన్న లక్ష్యంతో టీపీయూఎస్ ప్రయత్నిస్తోంది. దీంతో ఈ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక ఆసక్తికరంగా మారింది. వరంగల్-ఖమ్మం- నల్లగొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికకు నగారా మోగింది. మార్చి నెల 29వ తేదీతో ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పదవీ కాలం పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ ఎన్నికను నిర్వహిస్తోంది. నల్లగొండ కలెక్టరేట్‌లోనే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగియనుంది. ఫిబ్రవరి 11న స్క్రూట్నీ, 13వ తేదీన ఉపసంహరణ, ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించి మార్చి 3న ఫలితాలను లెక్కించనున్నారు. కాగా, ఇప్పటి వరకు 23 మంది అభ్యర్థులు 50 నామినేషన్లు దాఖలు చేశారు. ఇక, ఈ ఎన్నికకు నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. మూడు ఉమ్మడి జిల్లాల్లోని 12 జిల్లాల్లో 200 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా 24,905 మంది టీచర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ అనంతరం కౌంటింగ్ కూడా నల్లగొండలోనే నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది.

ఆసక్తికరంగా మారిన ఎమ్మెల్సీ ఎన్నిక..

ప్రస్తుత ఎన్నికల్లో యూటీఎఫ్ నుండి సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, పీఆర్టీయూ తరపున శ్రీపాల్ రెడ్డితోపాటు ఒకప్పుడు కీలకంగా పని చేసిన మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్నారు. బీజేపీ అనుబంధ సంఘమైన టీపీయూఎస్ నుండి సరోత్తమ్ రెడ్డి, ఇండిపెండెంట్ గా కాంగ్రెస్ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి పోటీ పడుతున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఎన్నిక ఆసక్తికరంగా ఉంది. గత ఎన్నికల్లో పీఆర్టీయూ నుండి పోటీ చేసిన పూల రవీందర్ కు వ్యతిరేకంగా సరోత్తమ్ రెడ్డి బరిలో ఉండడంతో ఓట్లు చీలి పరోక్షంగా యూటీఎఫ్ విజయానికి దోహదపడింది. గత ఎన్నికల్లో బీసీ, ఓసీ నినాదం బలంగా పని చేయడంతో ఓటర్లు రెండు వర్గాలుగా చీలి పోయారు. దీనికి తోడు అప్పుడు ఎమ్మెల్సీగా గెలిచిన రవీందర్ బీఆర్ఎస్ కండువా కప్పుకోవడం వివాదాస్పదమైంది. తర్వాత రవీందర్ రెండోసారి పీఆర్టీయూ, బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేయగా ఓటమి పాలయ్యారు.

పీఆర్టీయూ చీలిక లాభం ఎవరికి..?

ప్రస్తుత ఎన్నికల్లో పీఆర్టీయూ తరపున శ్రీపాల్ రెడ్డి పోటీ చేస్తుండడంతో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ బీసీ నినాదాన్ని భుజానికెత్తు కున్నారు. జాక్టో మద్దతు ఇస్తున్న రవీందర్ కు కొన్ని బీసీసంఘాలు మద్దతు ప్రకటించాయి. బిజెపి మద్దతుతో బరిలో దిగిన సరోత్తమ్ రెడ్డి.. టీపీయూఎస్ తోపాటు పీఆర్టీయూ ఓటర్లు తన వైపే ఉన్నారని చెబుతున్నారు. టీచర్లలో ఉన్న ప్రధాని మోదీ చరిష్మా తన గెలుపుకు దోహదపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అధికార కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న హర్షవర్ధన్ రెడ్డి లు కూడా గెలుపు పై ధీమాతో ఉన్నారు. ఈ నలుగురు అభ్యర్థులు గతంలో పీఆర్టీయూలో కీలకంగా వ్యవహరించారు. పీఆర్టీయూలో ఏర్పడిన చీలిక ఎవరికి కలిసొస్తోందోనన్న చర్చ జోరుగా సాగుతోంది. దీంతో ఎమ్మెల్సీ పోరు రసవత్తరంగా మారింది.

సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు యూటిఎఫ్ ప్రయత్నం..

సిట్టింగ్ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డి మరోసారి యూటిఎఫ్ తరపున బరిలో దిగారు. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు యూటీఎఫ్ తీవ్రంగా శ్రమిస్తోంది. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మరోసారి తనదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు. గత ఆరేళ్ల పదవీ కాలంలో ఎమ్మెల్సీ కోటా కింద వచ్చిన రూ.9 కోట్ల నిధుల్లో 96 శాతాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులకల్పనకే ఖర్చు చేశారు. ఎమ్మెల్సీగా తనకు వచ్చిన అలవెన్స్, వేతనాన్ని కూడా సంఘానికే డిపాజిట్ చేశానని, కేవలం పెన్షన్ తోనే ఆరేళ్లుగా ఎమ్మెల్సీగా సేవ చేశానని ఆయన గుర్తు చేస్తున్నారు. పీఆర్టీయూలో పని చేసిన నలుగురు అభ్యర్థులు పోటీలో ఉండడంతో పరిస్థితులు తనకే అనుకూలంగా ఉంటాయనే ధీమాతో ఆయన ఉన్నారు. ప్రత్యేక బృందాలను నియమించి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఎన్నికల క్యాంపెయిన్ చేస్తున్నారు. టీపీటీఎఫ్ సహా లెక్చరర్లు, ప్రొఫెసర్లు, గురుకులాల మద్దతును ఆయన కూడగడుతున్నారు.

అందరి నినాదం ఒక్కటే..

టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ ఒకే నినాదంతో ఓటర్ల వద్దకు వెళ్తున్నారు. సీపీఎస్ రద్దు, మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు కింద జీతాలు, టీచర్ లందరికీ హెల్త్ కార్డులు, విద్యారంగాన్ని మరింత పటిష్టం చేస్తామని హామీలు ఇస్తున్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న పీఆర్సీ, డీఏల విడుదలకు చర్యలు తీసుకుంటామని ప్రచారం చేస్తున్నారు. ఎన్నికలకు నెల రోజులు కూడా లేకపోవడంతో అభ్యర్థులు ప్రచారాన్ని స్పీడప్ చేశారు. పగటి పూట ఓటర్లను కలుస్తూ ప్రచారం చేస్తున్న క్యాండిడేట్లు, రాత్రి వేళల్లో దావత్, విందు భోజనాలతో మీటింగ్ లు నిర్వహిస్తున్నారు.గెలుపుపై అభ్యర్థులు ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు ఆసక్తికరంగా మారిన ఈ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితం ఎలా ఉంటుందోనన్న ఉత్కంఠ అందరిలో నెలకొంది

# జనంలోకి కేసీఆర్.. సుదీర్ఘ విశ్రాంతికి సెలవు!

మొదటి పేజి తరువాయి



కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న రైతు, బీసీ అంశాలపై రెండు భారీ సభలు నిర్వహించాలని గులాబీ బాస్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పూర్తిగా సైలెంట్ మోడ్ లోకి వెళ్లిన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ యాక్టివ్ అవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రైతు, బీసీ సమస్యలపై రెండు భారీ సభలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ రెండు కూడా కేసీఆర్ గతంలో పోటీ చేసిన గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల్లోనే ఏర్పాటు చేయనున్నట్లు చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీసీలతోపాటు రైతుల్లోనూ అసంతృప్తి ఎక్కువవుతున్నట్లు కేసీఆర్ భావిస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా, బీసీల కోసం సంక్షేమ పథకాలు అమలు చేశారని అంటున్నారు. అదేవిధంగా రైతు బంధు పేరిట ప్రతి రైతుకు ఆర్థిక సాయం చేశారు. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతు బంధు పథకం ఓ ఏడాది ఎగ్గొట్టిందని, అదేవిధంగా లబ్ధిదారుల సంఖ్యలో కోత పెట్టిందని విమర్శలు ఎదురవుతున్నాయి. మరోవైపు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కుల గణన కూడా వివాదాస్పదమవుతోందని బీఆర్ఎస్ అంచనా వేస్తోంది. ఇలాంటి సమయంలో కేసీఆర్ జనం మధ్యకు వస్తే స్థానిక ఎన్నికల్లో పార్టీకి లబ్ధి జరుగుతుందని భావిస్తోంది. దీంతో గజ్వేల్, కామారెడ్డిల్లో ఐదేసి లక్షల మందితో సభ నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేని కేసీఆర్ తన ఫాం హౌస్ కే పరిమితమయ్యారని కాంగ్రెస్ తరచూ విమర్శిస్తోంది. కేసీఆర్ బయటకు వచ్చి ప్రజా సమస్యలపై తమకు సూచనలు సలహాలు ఇవ్వాల్సిందిగా కవ్విస్తోంది. అధికార పార్టీ ఎంతలా వేటాడుతున్న కేసీఆర్ మాత్రం మౌనంగానే ఉంటూ వస్తున్నారు. అయితే తాను ప్రభుత్వ పనితీరును పరిశీలిస్తున్నానని, తగిన సమయంలో జనం మధ్యకు వచ్చి కాంగ్రెస్ ను నిలదీస్తానని కేసీఆర్ ఇటీవల ప్రకటించారు. దీంతో ఆయన రీ ఎంట్రీపై ఆసక్తి నెలకొంది. ఇలాంటి సమయంలో రైతు, బీసీ భేరి నిర్వహణకు కేసీఆర్ ప్లాన్ చేస్తున్నట్లు తెలియడంతో గులాబీ పార్టీలో జోష్ కనిపిస్తోంది. గత పదమూడు నెలల్లో కేసీఆర్ రెండు సార్లు మాత్రమే ఫాంహౌస్ వీడి బయటకు వచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంతోపాటు అసెంబ్లీకి ఓ సారి వచ్చి వెళ్లిపోయారు. ఆ తర్వాత పూర్తిగా ఎర్రవల్లిలోనే ఉంటున్నారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఎవరైనా ఆయనను కలిసేందుకు ఎర్రవల్లి వెళుతున్నారు. అక్కడ వారితో పిచ్చాపాటిగా మాట్లాడుతున్న కేసీఆర్ రాష్ట్ర పర్యటన విషయమై ఇన్నాళ్లు సస్పెన్స్ కొనసాగించారు. అయితే ఇప్పుడు స్థానిక ఎన్నికలు సమీపిస్తుండటం, ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువగా ఉందని తనకు నివేదికలు అందుతున్నాయని చెబుతున్న కేసీఆర్.. సింహ గర్జనకు సిద్ధమవుతున్నారు. అయితే ఈ కార్యక్రమాలకు వేదిక ఫిక్స్ అయినా డేట్ ఖరారు కాలేదు. త్వరలో ఆ ముహూర్తం కూడా నిర్ణయించి అధికారిక పర్యటన చేస్తారంటున్నారు. తమ అధినేతను తట్టుకునేందుకు కాంగ్రెస్ రెడీగా ఉండాలంటూ గులాబీ శ్రేణులు కవ్విస్తున్నారు.

## కృష్ణా జిల్లాపై బర్డ్ ఫ్లూ పంజా... ఒకే పౌల్ట్రీ ఫామ్ లో 11 వేల కోళ్లు మృతి



అమరావతి : ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. బర్డ్ ఫ్లూ కారణంగా లక్షల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. ఉభయ గోదావరి, ఉమ్మడి కృష్ణా జిల్లాల్లో ఈ వైరస్ ఎఫెక్ట్ మరింత ఎక్కువగా ఉంది. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం అనుమ్మోలంకలోని ఓ పౌల్ట్రీ ఫామ్ లో మూడు రోజుల్లో 11 వేల కోళు మృతి చెందాయి. మరోవైపు బర్డ్ ఫ్లూ నేపథ్యంలో వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు, జిల్లా అధికారులతో ఈరోజు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వెటర్నరీ వైద్యులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. చనిపోయిన కోళ్లను పరిశీలించి శాంపిల్స్ ను ల్యాబ్ కు పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అచ్చెన్నాయుడు చెప్పారు. పౌల్ట్రీల వద్ద బయో సెక్యూరిటీ మెజర్స్ అమలు చేయాలని అన్నారు. పౌల్ట్రీల వద్ద రవాణా వాహనాలు సంచరించకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరిస్థితి అదుపులోకి వచ్చేంత వరకు సంబంధిత ప్రాంతాల నుంచి కోళ్ల రవాణా నిషేధించాలని ఆదేశాలు జారీ చేశారు.

## పాకిస్థాన్ లో నాకు మరణశిక్ష విధించాలని చూస్తున్నారు.. జుకర్ బర్గ్ సంచలన వ్యాఖ్యలు!

న్యూఢిల్లీ : ఎవరో ఫేస్‌బుక్ లో పెట్టిన పోస్టులకు పాకిస్థాన్ లో తనకు మరణశిక్ష విధించాలని చూస్తున్నారని మెటా సీఈఓ జుకర్ బర్గ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జో రోగన్ పాడ్‌కాస్ట్ లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా పాక్ లో ఫేస్‌బుక్ పై నమోదైన దావా గురించి వెల్లడించారు. జుకర్ బర్గ్ మాట్లాడుతూ... "ఇతర దేశాల్లో మనం అంగీకరించని చట్టాలు చాలా ఉన్నాయి. ఎవరో ఫేస్‌బుక్ లో దేవుడిని అవమానిస్తూ ఉన్న ఫొటోలను పోస్టు చేయడంతో పాక్ లో నాకు మరణశిక్ష విధించాలని మరెవరో దావా వేశారు. నాకు ఆ దేశానికి వెళ్లాలని లేదు. అందుకే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వివిధ దేశాల్లో పాటించే సాంస్కృతిక విలువలపై నిబంధనలు ఉన్నాయి. దాంతో యాప్ లోని చాలా కంటెంట్‌ను తొలగించాల్సి వస్తోంది. ఆయా దేశాల ప్రభుత్వాలు కూడా మమ్మల్ని జైల్లో వేసేంత శక్తిమంతంగా ఆ రూల్స్ ఉంటాయి. విదేశాలలో అమెరికన్ టెక్ కంపెనీలను రక్షించడంలో అమెరికా ప్రభుత్వం సాయం అందించాలి" అని జుకర్ బర్గ్ తెలిపారు. ఇదిలాఉంటే... 2024 ప్రారంభంలో జాతీయ భద్రతా కారణాల దృష్ట్యా ఎక్స్, ఫేస్‌బుక్ తో సహా పలు సోషల్ మీడియా సైట్స్ ను పాకిస్థాన్ బ్యాన్ చేసిన విషయం తెలిసిందే. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఉగ్రవాదులు తమ దేశ వ్యతిరేక కార్యకలాపాలను వ్యాప్తి చేసేందుకు వీటిని ఉపయోగిస్తున్నట్లు ఆరోపించింది.

## ఆ గ్రామాలపై సీఎం స్పెషల్ ఫోకస్.. సమస్యల పరిష్కారం దిశగా అడుగులు

మొదటి పేజి తరువాయి




విజయనగరం జిల్లా సాలూరు నుంచి సరిగ్గా 50 కిలోమీటర్ల దూరం. నగరం నుంచి దూరంగా విసిరి వేయబడినట్టుండే గిరిజన గూడేలు. ఈ గ్రామాల కోసమే ఒడిశా పట్టుబడుతోంది.. వీటిని ఎలాగైన సొంతం చేసుకోవాలని ఆరాటపడుతోంది. సరిహద్దులు దాటొచ్చి ఏపీలోకి చొచ్చుకొచ్చి ఈ 21 గ్రామాలపై తన అధికారాన్ని బలవంతంగా రుద్దుతోంది. అభివృద్ధి పేరుతో దురాక్రమణ చేస్తోంది. ఏపీ చేపట్టే అభివృద్ధి పనులను అడ్డుకుంటుంది. కొటియా గ్రామస్తులందరికీ.. ఒడిశా ప్రభుత్వం రేషన్ కార్డులు, ఓటరు కార్డులిచ్చింది. వాళ్లకి అక్కడి ప్రభుత్వ పథకాలన్నీ అందుతున్నాయి. విచిత్రం ఏంటంటే.. అక్కడి వాళ్లంతా ఏపీ ప్రజలు. వాళ్లకి ఏపీ రేషన్ కార్డులు, ఓటరు కార్డులు కూడా ఉన్నాయి. ఏపీ సంక్షేమ పథకాలన్నీ ఇక్కడ అమలవుతున్నాయి. ఇటు ఏపీ, అటు ఒడిశా.. రెండు రాష్ట్రాలూ కొటియా గ్రామాలు తమవంటే తమవని క్లెయిమ్ చేసుకుంటున్నాయి. బ్రిటీష్ ప్రభుత్వ హయాంలో సర్వే చేయగా.. 101 గ్రామాలు సమస్యాత్మకంగా ఉన్నట్టు గుర్తించాయి. తర్వాత ఇందులో 79 గ్రామాలు ఒడిశాలో విలీనం అయినప్పటికీ.. 22 గ్రామాల సంగతి మాత్రం ఎటూ తేల్చలేకపోయారు. ఒడిశా, ఏపీ రాష్ట్రాలుగా అవతరించాక కూడా సమస్య అలాగే ఉంటూ వచ్చింది. సమస్య సుప్రీంకోర్టుకు చేరినా పరిష్కారానికి నోచుకోలేకుండా పోయింది. కొటియా గ్రామాల సమస్యకు ఎండ్‌కార్డ్ వేయాలన్న పట్టుదలతో ఉన్నారు సీఎం చంద్రబాబు. రెండుచోట్ల ఎన్‌డీఏ ప్రభుత్వం ఉండటంతో చర్చలతో పరిష్కారం దొరుకుతుందన్న ఆశాభావంతో ఉన్నారు. లేదంటే మ్యాటర్‌ని ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్న భావిస్తున్నారట.

## రీ అసెస్మెంట్ ద్వారా కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచండి....

### ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 12. అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రామగుండం నగర ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక భాస్కరరావు లో బుధవారం నాడు జరుగగా, దీనికి ముఖ్యఅతిథిగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య హాజరై మాట్లాడుతూ"నోటిఫైడ్ ఏరియా అనంతరం మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయిన రామగుండం అప్పటి పాలకవర్గం రామగుండం ప్రాంతంలో అసెస్మెంట్ ద్వారా వ్యాపార వాణిజ్య సముదాయాలను సరైన పద్ధతిలో కొలతలు తీసి, మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం పన్నులు విధించడం ద్వారా మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచడం జరిగింది. అనంతరం రామగుండం కార్పొరేషన్ గా అప్ గ్రేడ్ అయినప్పటికీ కార్పొరేషన్ ఆదాయం మాత్రం పెరగడం లేదు వచ్చే పాలకవర్గాలు కూడా కార్పొరేషన్ ఆదాయాన్ని ఏ విధంగా పెంచాలని దీర్ఘకాలిక ఆలోచనలు చేయడం లేదని,జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య ఆవేదన వ్యక్తం చేశారు.



రామగుండం కార్పొరేషన్ కి తగ్గట్టుగా నూతన మున్సిపల్ చట్టం ప్రకారం విధించాల్సిన పనులను బిల్ కలెక్టర్లను రెవెన్యూ ఇన్స్పెక్టర్లను ఫీల్డ్ మీదికి పంపించి, రామగుండం కార్పొరేషన్ లో ఉన్న వ్యాపార వాణిజ్య సముదాయాలు అన్నింటిని మరొక్కసారి కొలిచి కార్పొరేషన్ స్థాయిలో విధించాల్సిన పనులను విధించడం ద్వారా కార్పొరేషన్ ఆదాయం పెరుగుతుందని, తద్వారా కార్పొరేషన్ అభివృద్ధికి నిధులు సమకూరే అవకాశాలు ఉంటాయి కనుక రామగుండం శాసనసభ్యులు కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, ఇంచార్జ్ కమిషనర్ గార్లు ప్రత్యేక దృష్టి సారించాలని, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అనేక చిన్న తరహా పరిశ్రమలు, ఫంక్షన్ హాల్స్, పెట్రోల్ బంక్ ఇంకా అనేక వ్యాపారాలు హౌస్ టాక్స్ మాత్రమే చెల్లించి వ్యాపారాలు కొనసాగిస్తున్న బిల్ కలెక్టర్లు గాని, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గాని చూసి చూడనట్టుగా వ్యవహరించడం మూలంగా కార్పొరేషన్ ప్రతి ఏడాది కొన్ని లక్షల రూపాయలు నష్టపోతుందని, కావున ఇటువంటి ప్రతి వ్యాపార సముదాయానికి వెళ్లి కమర్షియల్ టాక్స్ విధించేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూర్య డిమాండ్ చేశారు. అంతేకాకుండా కొన్ని కార్పొరేషన్ మున్సిపాలిటీల పరిధిలో మేకల మండి తైబజార్ కిందికి తీసుకురావడం ద్వారా మున్సిపాలిటీలు ఆదాయాన్ని పొందుతున్నాయని, కార్పొరేషన్ అధికారులు ఈ తరహా ఆలోచన చేసి కళ్యాణ్ నగర్ తో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న మేకల మండిని తైబజార్ కిందికి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు సాధుల శివ, ఆసాల నవీన్, రాణవేణి సుధీర్ కుమార్, వినయ్, మహేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం

### విద్యాసంస్థల అధిపతిగా నరేందర్ రెడ్డి ఎదిగిన తీరు యువతకు ఆదర్శం

### మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



కరీంనగర్, (జనం రిపోర్టర్ ):పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలలో బోధనా, బోధనేతర సిబ్బందితో నిర్వహించిన సమాశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పట్టభద్రులంతా కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. పట్టభద్రుల సమస్యలపై పరిపూర్ణ అవగాహన కలిగిన నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా వారి సమస్యలు పరిష్కరిస్తారనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పట్టభద్రుల సమస్యలు పరిష్కరించడం ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిందని, ఉపాధ్యాయ నియామకాలు చేపట్టక నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదికే 56 వేల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిందని పేర్కొన్నారు. విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలే కాకుండా పట్టభద్రుల సమస్యలు తెలిసిన నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అసవరం మనందరిపై ఉందన్నారు. ఒక అధ్యాపకునిగా జీవితాన్ని ప్రారంభించిన నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధిపతిగా ఎదిగిన తీరు యువతకు ఆదర్శమని కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు. నిరుద్యోగులకు అండగా ఉండేందుకే రాజకీయాల్లోకి: నరేందర్ రెడ్డిపట్టభద్రుల సమస్యల పరిష్కారం తో పాటు.. నిరుద్యోగులకు అండగా ఉండేందుకు రాజకీయాల్లోకి వస్తున్నట్టు వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధిగా పోరాడుతానని, నిరుద్యోగ పట్టభద్రులకు సేవ చేసే అవకాశం తనకు కల్పించాలని కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో పట్టభద్రులకు న్యాయం చేస్తామని గొప్పలు చెప్పిన కేసీఆర్ పదేళ్ల పాలనలో తీరని అన్యాయం తలపెట్టారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం నిర్వీర్యం అయిందని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యల పరిష్కారం, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస రావు, సిరిగినేని కొండల్ రావు, కొత్త తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రోటోకాల్ పాటించకుండా బ్రమ్మోత్సవాలు ఎలా జరుపుతారు?

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి



నర్వ (వనపర్తి జిల్లా ప్రతినిధి)(జనం రిపోర్టర్ ):జడ్చర్ల పట్టణంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి వారి బ్రమ్మోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ ను ఎలాంటి సమాచారం లేకుండా, ఆలయకమిటీ ముద్రించిన కారపత్రాలలో ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ ఎమ్యెల్యే ల పేర్లు పెట్టి, ప్రస్తుత పార్లమెంట్ సభ్యురాలి పేరును పెట్టకపోవడం ఏంటని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి ప్రశ్నించారు. ఎంపిని ఆహ్వానించకుండా అవమానించడం కరెక్ట్ కాదు కదా అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి ఆలయకమిటీ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ నరహరి భీమసేనాచార్య గారిని ప్రశ్నించారు. ఏడుమంది ఎమ్యెల్యేలని కాదని (ముఖ్యమంత్రి నియోజకవర్గంతో సహా) మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఓటరు మహాశయులు శ్రీమతి అరుణమ్మ కు బ్రమ్మరథం పట్టి గెలిపించుకుంటే, ఒక మహిళా ఎంపీకి ముందస్తు సమాచారం లేకుండా, బ్రమ్మోత్సవాలు ఎలా జరుపుతారని దుయ్యబట్టారు. తన నియోజకవర్గంలో అలుపెరుగకుండా, అవిశ్రాంతంగా అభివృద్ధి పనులలో పాలుపంచుకుంటూ తిరుగుతున్న అరుణమ్మ కు ముందస్తు సమాచారం ఇవ్వకుండా మీ ఇష్టానిసారం వ్యవహరిస్తామంటే చూస్తూ ఊరుకోమని బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి హెచ్చరించారు.

## కౌలురైతుల రక్షణ సంక్షేమం కోసం నూతన సమగ్రమైన చట్టాన్ని వెంటనేప్రభుత్వము తీసుకురావాలి

### డి.చిన్నప్పయాదవ్ జిల్లారైతుసంఘముఅధ్యక్షులు



శింగనమలమండల(జనం రిపోర్టర్ ):తహశీల్దార్ గారికీ కౌలు రైతుల సమస్యల పై కౌలు రైతు సంఘము రాష్ట్రసమితి పిలుపుమేరకు వినతిపత్రము అందించడ ంజరిగింది. ఈసంధర్భంగాజిల్లారైతుసంఘము అధ్యక్షులుడి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ,రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో కౌలురైతులు గణనీయమైన సంఖ్యలో పంటలు పండిస్తున్నారు. కోస్తా ప్రాంతాల్లో 80 నుండి 90 శాతం, రాయలసీమలో 60 శాతం, ఉత్తరాంధ్రలో 70శాతం కౌలు వ్యవసాయం కొనసాగుతోంది. అన్ని పంటల్లోనూ, అన్ని ప్రాంతాల్లోనూ కౌలు వ్యవసాయం రోజు రోజుకు విస్తరిస్తున్నది. మన రాష్ట్రంలో వ్యవసాయమంటే కౌలు వ్యవసాయమే అనేది స్పష్టమవుతుంది. వాణిజ్య పంటలు, ఆహార పంటలు, అపరాలు, ఉద్యాన మరియు కూరగాయలు తదితర పంటలు పండిస్తున్న కౌలురైతులకు మాత్రం ప్రభుత్వంనుండి ఎటువంటి పథకాలు, బ్యాంక్ రుణాలు ఏమి అదంటంలేదు. కనీసం కౌలుగుర్తింపు కార్డులు కావాలన్నా భూయజమాని సంతకం ఉండాలని "ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కుల చట్టం 2019"లో నిబంధనలు ఉండడంతో భూ యజమానులు ఎవ్వరు సంతకం పెట్టడానికి ముందుకు రావడం లేదు. ఈ కారణంగా కౌలు రైతులు గుర్తింపు కార్డులు పొందలేకపోతున్నారు. కొంతమంది భూ యజమానులు తమ కుటుంబ సభ్యులకి, తమ చెప్పుచేతల్లో ఉన్న వారికి, బినామీదారులకు గుర్తింపు కార్డులు ఇప్పించుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితిల్లో వడ్డీ వ్యాపారస్తుల కనుసన్నల్లోనే కౌలు సేద్యం జరుగుతున్నది. పండించిన పంటలు కూడా మద్దతు ధరలు దక్కకపోవడంతో సాగుభారాలు పెరిగి అప్పుల్లో కూరుకుపోయి తీర్చే మార్గంలేక కౌలురైతులు అతి చిన్న వయస్సులోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ ఎనిమిది నెలల కాలంలో 97 మంది పైగా రైతాంగం ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇందులో 70 నుంచి 80 శాతం కౌలు రైతులే. వ్యవసాయ సంక్షోభం నుండి కౌలు రైతులను రక్షించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి. అందువలన ఒక సమగ్రమైన కౌలు రైతుల చట్టం అవసరం. మీరు వెంటనే స్పందించి ఈ కింద తెలిపిన సూచనలను పరిగణలోకి తీసుకుని సమగ్రమైన కౌలురైతుల చట్టం తీసుకొస్తారని వ్యవసాయశాఖా మంత్రివర్యులు గౌ" అచ్చెన్నాయుడుగారికీ ఈ మొమరాండము నుపంపించవలసిందిగాతహశీల్దార్ గారినికోరడమైనది.డిమాండ్లు గ్రామ సభలు నిర్వహించి భూ యజమాని ప్రమేయం లేకుండానే వాస్తవ సాగుదారులను గుర్తించి వారికి కౌలుగుర్తింపు కార్డులు జారీ చేయాలి. గుర్తింపు కార్డులు పొందిన వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం సాగు చేస్తున్న భూమి యొక్క దామాషాన్ని బట్టి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రూ? 2 లక్షల వరకు హామీలేని పంట రుణాలు మంజూరు చేయాలి. కౌలుగుర్తింపు కార్డులు పొందలేని కౌలురైతులకు కౌలుమిత్ర గ్రూపు ఏర్పాటు చేసి వడ్డీ రాయితీ పంటరుణాలు అందించాలి. భూమిలేని కౌలురైతులందరికి అన్నదాత సుఖీభవ పథకం కింద తక్షణమే రూ.ం 20వేలు పెట్టుబడి సాయం అందించాలి. కౌలురైతులు పండిస్తున్న అన్ని పంటలకు భీమా పథకాన్ని వర్తింపజేసి ప్రీమియం మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాలి.. ప్రకృతి విపత్తులు, చీడపీడలు సంభవించి పంటలు దెబ్బతిన్న సందర్భంలో బీమాపరిహారాలు, ఇన్ ఫుట్ సబ్సిడీలు కౌలు రైతులకే అందించాలి. దేవాదాయ, ధర్మాదాయ, వక్ఫ్ భూములను సాగు చేస్తున్న కౌలురైతులందరికీ వ్యవసాయ, ఉద్యాన పథకాలను, బ్యాంకులు ఇచ్చే పంట రుణాలు తదితర పథకాలు వర్తింప చేయాలి. కౌలు రైతులు పండిస్తున్న పంటలను ఇ-పంటలో నమోదు చేసి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునే విధంగా వెసులుబాటు కల్పించాలి. ఇటీవల కాలంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతు, కౌలురైతులకు తక్షణమే ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలి. ఈ కార్యక్రమంలోచేనేతకార్మికసంఘము మండలకార్యదర్శి,చేనేతమధు,సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి,నారప్ప,మరియు, ఆదినారాయణ,నరసింహారెడ్డిరూప్లానాయక్ ,చంద్రానాయక్ ,నల్లప్ప,రాముడు,రాజు తదితరుపాల్గోనడమైనది.

## కౌలు రైతుల రక్షణ

### సంక్షేమం కోసం సమగ్రమైన నూతన చట్టం రావాలి



పుట్లూరు/(జనం రిపోర్టర్ ):కౌలు రైతుల రక్షణ సంక్షేమం కోసం నూతన సమగ్రమైన చట్టాన్ని వెంటనే తీసుకురావాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నిన్నటి రోజున పుట్లూరు మండల తహసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు మరియు రైతు సంఘం మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ రైతు సంఘం మండల కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో కౌలు రైతులు గణనీయమైన సంఖ్యలో పంటలు పండిస్తున్నారు, కౌలు రైతులకు మాత్రం ప్రభుత్వం నుండి ఎటువంటి పథకాలు, బ్యాంకు రుణాలు ఏమి అందడం లేదనీ, కనీసం కౌలు గుర్తింపు కార్డులు కావాలన్నా భూ యజమాని సంతకం ఉండాలని ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కుల చట్టం 2019లో నిబంధనలు ఉండడంతో భూ యజమానులు ఎవరు సంతకం పెట్టడానికి ముందుకు రావడం లేదు. ఈ కారణంగా కౌలు రైతులు గుర్తింపు కార్డులు పొందలేకపోతున్నారు. కొంతమంది భూ యజమానులు తమ కుటుంబ సభ్యులకి తమ చెప్పు చేతుల్లో ఉన్నవారికి బినామీ దారులకు గుర్తింపు కార్డులు ఇప్పించుకుంటానన్నారు ఇటువంటి పరిస్థితులలో వడ్డీ వ్యాపారస్తుల కనుసన్నల్లోనే కౌలు సేద్యం జరుగుతున్నది. పండించిన పంటలు కూడా మద్దతు ధరలు దక్కలేక పోవడంతో సాగుదారులు పెరిగి అప్పులలో కూరుకుపోయి తీర్చే మార్గం లేక కౌలు రైతులు అతి చిన్న వయసులోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు, కనుక కౌలు రైతుల ఆత్మహత్యలు నివారణ చేయడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి అదేవిధంగా గ్రామ సభలు నిర్వహించి భూ యజమాని ప్రళయం లేకుండానే వాస్తవ సాగు దారులను గుర్తించి వారికి కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయాలని గుర్తింపు కార్డులు పొందిన వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం సాగు చేస్తున్న భూమి యొక్క స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారంగా 2 లక్షల వరకు హామీలేని పంట రుణాలు మంజూరు చేయాలని కౌలు గుర్తింపు కార్డులు పొందలేని కౌలు రైతులకు కౌలు మిత్ర గ్రూప్ ఏర్పాటు చేసి వడ్డీ రాయితీ పంట రుణాలు అందించాలని భూమిలేని కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం కింద తక్షణమే 20 వేల రూపాయలు పెట్టుబడి సాయం అందించాలని కౌలు రైతులు పండిస్తున్న అన్ని రకాల పంటలకు బీమా పథకాన్ని వర్తింపజేసి ప్రీమియం మొత్తాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాలని ప్రకృతి విపత్తులో చీడపీడలు సంభవించి పంటలు దెబ్బతిన్న సందర్భంలో బీమా పరిహారాలు ఇన్పుట్ సబ్సిడీ కౌలు రైతులకే అందించాలని దేవాదాయ ధర్మాదాయ వక్ఫ్ భూములను సాగు చేస్తున్న కౌలు రైతులందరికీ వ్యవసాయ ఉద్యాన పథకాలను బ్యాంకులో ఇచ్చే పంట రుణాలు తదితర పథకాలు వర్తింపచేయాలని కౌలు రైతులు పండిస్తున్న పంటలను ఈ పంటలో నమోదు చేసి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునే విధంగా వెసులుబాటు కల్పించాలని ఇటీవల కాలంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కౌలు రైతులకు తక్షణమే ఎక్స్ గ్రేషి యా చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రైతు సంఘం నాయకులు అంకిరెడ్డి బాల నరసింహుడు నాగలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు ఇట్లు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం పుట్లూరు మండలం

## బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం





అనంతపురం / శింగనమల ఫిబ్రవరి 12( జనం రిపోర్టర్): శింగనమల నియోజకవర్గం నుంచి వైసీపీ పార్టీ లో చేరిన తరువాత మొట్టమొదటి సరిగా జిల్లా వైసీపీ కార్యాలయానికి వచ్చిన మాజీ మంత్రి శైలజానాథ్ ని సాదరంగా ఆహ్వానించిన జిల్లా వైసీపీ అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, ఆలూరు సాంబ శివారెడ్డి. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులకు వైసీపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి చేరుచుకున్న జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు భారీ స్థాయిలో హాజరవ్వటం విశేషం. ఈ సందర్భంగా శైలజనాథ్ మీడియాతో మాట్లాడుతూ తమను సాదరంగా, ప్రేమ పూర్వకంగా జిల్లా పార్టీ కార్యాలయంలోకి ఆహ్వానించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్డీయే కూటమి బూటకపు మాటలు చెప్పి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని,ఎన్డీయే ప్రభుత్వం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు, వారి ఎదురించడానికే వైసీపీ లో చేరానని మీడియా ముఖంగా తెలిపారు. వైయస్ రాజశేఖర రెడ్డి, ఆయన కుటుంబం అన్నాకూడా నాకు ఆరాధన భావం ఉందని, అన్న, చెల్లెల్ల మధ్య జరుగుతున్న వివాదం ముగిసిపోవాలని ోరుకుంటున్నాని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకం , శాంతి భద్రతల పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బాధ్యత తీసుకోవాలని,యాత్రల పేరుతో డిప్యూటీ సీఎం తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడని,ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా డిప్యూటీ సీఎం ఏపీలో ఉండి ప్రజల పక్షాన నిలబడాలని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలను చూసి మీకు అధికారం ఇచ్చారు. హామీలు ఇచ్చేటప్పుడు సీఎం చంద్రబాబు కి తెలియదా. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం ఇవ్వడానికి చంద్రబాబు మనసుకి కష్టంగా ఉంటుందిసీఎం చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి, క్షమాపణలు చెబితే సరిపోదని,ఏపీలో శాంతి భద్రతల గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మేలని మీడియాకు తెలిపారు.

## చెన్నకేశవ అనాధాశ్రమంకి

### నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్



నార్పల / ఫిబ్రవరి 12 (జనం రిపోర్టర్) మండల కేంద్రంలోని కురగానిపల్లి గ్రామంలో వున్న చెన్నకేశవ అనాదశ్రమం వారికి నార్పల జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలోనిత్యవసర సరుకులు, బియ్యం, వృద్ధులకు బ్రెడ్ తీసుకొని వచ్చారు. ఇంత చిన్న వయసులోసేవా కార్యక్రమాలు చేస్తున్నారు,ఇలాంటి ఆలోచన రావడమే చాలా గొప్ప అని అనాధాశ్రమం పెద్దలు మరియు వృద్ధులు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులను అభినందించారు. వీరందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలు వీరు ఇంకా చాలా చేయాలనిమనస్ఫూర్తిగా చెన్నకేశవ అనాధాశ్రమం నుంచి మేము అందరం కోరుకుంటున్నామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో సాయి, హర్ష, ఈషా, సాయి, భరత్, బాబాసలాం తదితరులు పాల్గొన్నారు

## ప్రశ్నించే గొంతుకలు కాదు - పరిష్కరించే నాయకులు కావాలి

### మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

### ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



కరీంనగర్,(జనం రిపోర్టర్ ): కాంగ్రెస్ పార్టీతోనే ఉద్యోగ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని కరీంనగర్ అదిలాబాద్- నిజామాబాద్- మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి వూటుకూరి



నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోపలువురు పట్టభద్రులను కలసి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టబద్రుల ఎమ్మెల్యే ప్రచారంలో భాగంగా తాను ఉమ్మడి నాలుగు జిల్లాలలో పర్యటించడం జరిగిందని.. చాలా సమస్యలు తన దృష్టికి వచ్చాయని తన పర్యటనలో వచ్చిన సమస్యలు ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటన్నిటి పరిష్కరిస్తానని పేర్కొన్నారు... పట్టభద్రులకు ప్రశ్నించే గొంతులు అవసరం లేదని సమస్యలు పరిష్కరించే సత్తా ఉన్న నాయకులు కావాలని వెల్లడించారు... విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనకు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని... ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను యువత ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన యేడాది కాలంలోనే నిరుద్యోగ యువతకు 55 వేల ఉద్యోగాలు ఇచ్చి వారికి భరోసా కల్పించారని.. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు తాను కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## వేద గాయత్రి ఋషిపరివార్ ను సందర్శించిన గీర్వాణి విద్యార్థులు



చొప్పదండి,(జనం రిపోర్టర్ ):పట్టణంలో గీర్వాణి విద్యాలయంలోని విద్యార్థులు బుధవారం రోజున కాట్నపల్లి గ్రామంలోని వేద గాయత్రి ఋషిపరివార్ ఆశ్రమం ను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తినేని శ్రీనివాస్ (ఆచార్య ప్రేమ్ సహన్) ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ యోగ ,ధ్యానం, జ్ఞానం వంటి విషయాల గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేద గాయత్రి ఋషి పరివార్ సంస్థ నిర్వాహకులు ఆచార్య లింగమూర్తి, ఆచార్య నాగేంద్ర వారి చేత విద్యార్థులకు అద్భుతమైన,ఆనందమైన, ఆహ్లాదకరమైన హితబోధన చేయడం జరిగింది. ఆశ్రమంలోని ఋషి ప్రభాకర్ గురూజీ విగ్రహాన్ని సందర్శించడం వలన అచ్చమైన గురూజీ రూపమే అన్నట్లుగా అనిపించింది. అక్కడి వాతావరణంలో చెట్లు, పంటలు గోశాలలు, పురాతన కట్టడాలకు ఉపయోగించిన సామాగ్రితో నిర్మించే భవనాలను చూడటం, ఇంకాఎన్నో నూతన విషయాలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య,ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత ,సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, సంజన, అనూష, వనజ, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# శ్రీని అగ్రి ల్యాబ్స్ నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి..!!

### జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ ఒక ప్రకటన తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు ఫిబ్రవరి 15 శనివారం ఉదయము 10:30 గంటలకు " జాబ్ మేళా " ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్రీని అగ్రి ల్యాబ్స్ లో సుమారు 50 అగ్రికాల్చర్ ఫీల్డ్ స్టాఫ్ పోస్టులు ఉన్నాయని వీటికి అబ్బాయిలు, అమ్మాయిలు అందరూ అర్హులని ఆయన తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి పదవ తరగతి ఇంటర్మీడియెట్, డిగ్రీ , డిప్లమా ఇన్ అగ్రికాల్చర్, డిప్లమా ఇన్ హార్టీ కాల్చర్ విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఇట్టి ఉద్యోగాలు వికారాబాద్ జిల్లా లో ఉన్నాయని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక అయినా వారికీ నేరుగా ఉద్యోగం కల్పించబడును అని ఆయన అన్నారు. ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఆ పకటనలో తెలిపారు.షేక్ అబ్దుస్ సుభాన్జిల్లా ఉపాధి కల్పనా అధికారిజిల్లా ఉపాధి కల్పనా

# అనంతగిరి అడవిలో చిరుత పులి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..!! -వికారాబాద్ జిల్లా డీఎఫ్ఓ జ్ఞానేశ్వర్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):అనంతగిరి అడవుల్లో చిరుతపులి సంతరిస్తూ సంచరిస్తుందని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్ సూచించారు అడవిలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లకూడదని పేర్కొన్నారు.అనంతగిరికి వెళ్లే రోడ్డులో




అధికారులు బ్యానర్లను ఏర్పాటు చేశారు. చిరుత పులి ఒక్క జాగాలోనే ఉండదు అది తిరుగుతూ ఉంటది ఎవరికైనా కనిపిస్తే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.గతంలో కూడా వికారాబాద్ అనంతగిరి మరియు పరిగి కులకచ్చర్ల యలాల్ మండలాలలో కూడా చిరుత పులి సంచరించింది.

# ఆలపాటి గెలుపే ధ్యేయంగా బూర్ల రామాంజనేయులు విస్తృత ప్రచారం.



గుంటూరు(జనం రిపోర్టర్)ది 12 0 2 2025 తేదీన గుంటూరు కృష్ణాజిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ మరియు కూటమి బలపరిచిన శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారి విజయాన్ని కాంక్షిస్తూ వట్టిచెరుకూరు మండలం లోని మలినేని ఇంజనీరింగ్ కాలేజీ, మరియు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ లలో ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బూర్ల రామాంజనేయులు గారు మరియు పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు గారు ముఖ్య అతిథులుగా పాల్గొని పట్టబద్ధులందరూ కూటమి బలపరిచిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారికి మద్దతు ప్రకటించి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి తద్వారా చంద్రబాబునాయుడు గారు స్వర్ణాంధ్రప్రదేశ్ స్థాపనకు వేలాది కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకువచ్చి తద్వారా భవిష్యత్తు తరాలకు ఉద్యోగ అవకాశాలు, పోలవరం పూర్తి చేయటం అమరావతి రాజధాని పూర్తి చేయటం తద్వారా పేదరికం లేని సమాజ స్థాపనకు చేస్తున్న కృషికి మద్దతుగా విజయాన్ని కానుకగా ఇవ్వాలని,వారికి కరపత్రాలను అందించారు కార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు గారు మలినేని ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ మలినేని పెరుమాళ్ గారు, ప్రియదర్శిని కాలేజ్ ప్రిన్సిపల్ డివిబి ఫణి కుమార్ గారు,జనసేన కోఆర్డినేటర్ కొరపాటి నాగేశ్వరరావు, రాష్ట్ర తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కల్లూరి శ్రీనివాసరావు, కుర్రా ధనుంజయ గారు ఐటీడీపీ సభ్యులు గింజుపల్లి నవీన్, పెండ్యాల శ్రీధర్ కళాశాల సిబ్బంది నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### శింగనమల మండలం.

## జె ఈ ఈ మెయిన్స్ లో శెట్టిపల్లి శశిధర్ రెడ్డి ఉత్తమ ప్రతిభ.



సింగనమల(జనం రిపోర్టర్ ):మండల పరిధిలో లోని బండమీద పల్లి గ్రామానికి చెందిన శెట్టిపల్లి శశిధర్ రెడ్డి మంగళ వారం విడుదల అయిన జె ఈ ఈ మెయిన్స్ లో ఉత్తమ ప్రతిభ కనపరిచారు. ఈయన 99.97 మార్కులు సాధించారు. శశిధరరెడ్డి 1నుండి పది వరకు నారాయణ స్కూల్ అనంతపురం లో ఇంటర్ మాదాపూర్ చదువుతున్నాడు. తండ్రి శెట్టిపల్లి నరసింహారెడ్డి వ్యవసాయం. తల్లి పి రమణమ్మ యస్ జి టీచర్ ఎంపీపీ స్కూల్ ఇటుకల పల్లి నందు విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శెట్టిపల్లి శశిధర రెడ్డి మాట్లాడుతూ జె ఈ ఈ అడ్వాన్స్ ఎంట్రెన్స్ లో మంచి మార్కులు సాధించి బాంబే ఐఐటి సీటు సాధించి చదవడం తన లక్ష్యం అన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు మాస్ లైన్ నాయకుల విజ్ఞప్తి



అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):అమరచింత మునిసిపాలిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కే రాజన్న మున్సిపల్ కమిషనర్ రవిబాబుకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తో మాస్ లైన్ నాయకులు మాట్లాడుతూ దోమల బెడద ఎక్కువగా ఉందని వాటిని నివారించాలని కోరారు. గ్యాస్ సిలిండర్ లబ్ధిదారులకు సబ్సిడీ వారి ఖాతాలో జమ చేయాలని కోరారు. ఊరి నడిబొడ్డున ఉన్న పెద్ద కాలువను అండర్ డ్రైనేజీ నిర్మాణం చేయాలని కోరారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడంతో దోమల బెడదగా ఎక్కువ ఉందని వీటిపై దృష్టి సారించాలని కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు కురుమన్న ప్రేమ రత్నం రాజు పాల్గొన్నారు.

# విలువలు, విశ్వసనీయతకు మారు పేరు వైయస్ జగన్మోహన్ రెడ్డి

### కలిసి కట్టుగా పని చేద్దాం.. జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందాం: ఆలూరు సాంబశివారెడ్డి ,

సింగనమల(జనం రిపోర్టర్ ):ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీలను నెరవేర్చిన ఏకైక నాయకుడు మాజీ




ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ,ని అనంతపురం వైఎస్ఆర్సిపి నేత ఆలూరు సాంబశివరెడ్డి అన్నారు.మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల ఇంటి దగ్గరికి వెళ్లి ధైర్యంగా మేము సంక్షేమం పథకం అందించాము అని అడిగిన ప్రభుత్వం వైసీపీ అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు ఇస్తూ రాష్ట్రాన్ని మరో శ్రీలంకను చేస్తారంటూ గతంలో చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డి ,పై విమర్శలు చేశారన్నారు. అదే



ఆయన ఎన్నికల ముందు నెరవేర్చలేని సూపర్ సిక్స్ హామీలు ఇస్తూ నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారన్నారు.చంద్రబాబు నాయుడు , ముఖ్యమంత్రి అయితే ఇచ్చిన హామీలు నెరవేరుస్తాడు అని ప్రజలు నమ్మి ఓటు వేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వంపై చేస్తున్న ప్రజల పక్షాన పోరాటాలకు మద్దతుగా మరియు జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి వైసీపీ లోకి చేరడం సంతోషం అన్నారు.గత కాంగ్రెస్ హయాంలో ఎమ్మెల్యేగా మంత్రిగా, పిసిసి రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన సాకే శైలజనాథ్ , వైసీపీలోకి రావడాన్ని స్వాగతిస్తూ.. సంతోషాన్ని వ్యక్తం చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ,ని ముఖ్యమంత్రిని చేసుకోవడానికి మేమందరం కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు.

# అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలుతీసుకుంటాము నల్లబెల్లి ఎస్సై వి. గోవర్ధన్




వరంగల్ (జనం రిపోర్టర్)ప్రభుత్వం అనుమతిలేకుండ ఇసుక అక్రమ రవాణ చేసిన, డంపింగ్ చేసిన కఠిన చర్యలు తీసుకుంటానని ఎస్సై వి. గోవర్ధన్ హెచ్చరించారు. జిల్లా పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మండలంలో ఇసుక అక్రమ రవాణ చేసేవారిపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన, నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపువిక్రయం చేసిన వారిపై కఠిన చర్యలు తీసు కోవటం జరుగుతుందన్నారు. ఇప్పటికే అనే క ప్రాంతాల్లో దాడులు చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి నట్లు తెలిపారు. ఇసుక అక్రమ రవాణాపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై చట్ట రీత్యా చర్యలు తప్పవని హెచ్చ రించారు. ఇసుక రవాణపై సమాచారం అందించాలని, వారిపేర్లను గోప్యంగా ఉంచనున్నట్లు తెలిపారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ ఆవిష్కరించిన ఏ ఎన్ యు విసి గంగాధర్ రావు



పెదకాకాని(జనం రిపోర్టర్ ):ఏపీ .ఎస్సీ. ఎస్టి. వర్కింగ్ జర్నలిస్ట్ .అండ్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను బుధవారం ఆశ్చర్య నాగార్జున విశ్వవిద్యాలయము వైస్ ఛాన్సలర్ .గంగాధర్ రావు ఆవిష్కరించారు ఈ సందర్భంగా విచ్చేసిన జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు కార్యక్రమంలో రత్నశలామని. రిజిస్టర్ సింహాచలం దూరవిద్య డైరెక్టర్. వెంకటేశ్వరరావు .టి .ఎన్ .టి యు .సి. నాయకులు రమణ వికాస్ ప్రెసిడెంట్. ప్రసాద్ సెక్రటరీ .జె .శ్రీను ట్రెజరర్ నూతక్కి .వెంకటేశ్వర్లు ఏపీ. ఎస్సీ .ఎస్టీ .వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ .ఎస్ .వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు నంబూరు. రాంబాబు బుల్ల. మాణిక్యరావ్ తదితరులు పాల్గొన్నారు

# చేవెళ్ల అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో అసెంబ్లీ ఇన్చార్జి భీం భరత్ ప్రత్యేక భేటీ..!"



వికారాబాద్ జిల్లా ప్రతినిధి చేవెళ్ల ఫిబ్రవరి 12 (జనం రిపోర్టర్)బుధ వారం నాడు ముఖ్యమంత్రి స్వగృహం లో చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి భీం భరత్ నియోజక వర్గ ముఖ్యనాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు.వీటిలో ముఖ్యంగా నియోజక వర్గం లో మొదటినుండి కాంగ్రెస్ పార్టీ లో పని చేసిన కార్యకర్తలకు నాయకులకు, సరైన న్యాయం తో పాటు తగు గు ర్తింపు కల్పించాలని భీం భరత్ ముఖ్య మంత్రి కి విన్నవించారు. అదే విధంగా పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం తో కూడిన పదవులతో గౌరవించి, వారి శ్రమకు గుర్తింపుకల్పించాలని కోరినట్టు భీమ్ భరత్ తెలిపారు. మరి ముఖ్యంగా ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవుల లో పార్టీ పట్ల నిబద్ధత తో, చిత్త శుద్ధి తో కష్టపడి పనిచేస్తున్న వారికి కేటాయించి, వారికి తగు గౌరవాన్ని కల్పించాల్సిన ఆవశ్యకతను ముఖ్యమంత్రి కి స్వయంగా వివరించారు. తమ సమస్యలను సానుకూలంగా విని సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రికి చేవెళ్ల కాంగ్రెస్ కేడర్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు పత్రికా ముఖంగా తెలిపారు. ఇదే విషయం పై త్వరలో మళ్ళీ కలసి చర్చించి తమ వినతులను సానుకూలంగా పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం పై భీం భరత్ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన వెం నరేందర్ రెడ్డి కి, చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జి రంజిత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి , రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, చేవెళ్ళ పి ఎ సి ఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, దామార్ల పల్లీ మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య , శంకర్ పల్లీ మండల సీనియర్ నాయకులు బద్దం కృష్ణ రెడ్డి, కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్ , చేవెళ్ళ మండల సీనియర్ నాయకులు మధుసుధాన్ , యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట రెడ్డి, శ్రీనివాస్ , సుశాంత్ , నవాబ్ పెట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, సాయి కుమార్ ,సుభాష్ మరియు తదితర సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు......

# రైతులు రిజిస్ట్రీ తప్పనిసరి నమోదు చేయాలి మండల వ్యవసాయాధికారిణి పి.సంధ్యారాణి



పెదకాకాని(జనం రిపోర్టర్ ):పెదకాకాని మేజర్ న్యూస్ :- ప్రతి రైతు 14 అంకెల విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి పి సంధ్యారాణి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అనమర్లపూడి గ్రామంలో మండల వ్యవసాయాధికారిణి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ ప్రతి రైతు రిజిస్ట్రీ చేసుకోవడం వలన పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ రాయితీల పెట్టుబడి, ఎరువుల రాయితీలు, పంటల బీమా, పంటలకు కనీసం మద్దతు ధర, పంట రుణాలు, వివిధ అనుబంధ శాఖల సేవలకు ఉపయోగపడుతుందన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ లేదా 1-బి ఆధార్ జిరాక్స్, ఆధార్ కు లింక్ అయినా ఫోన్ నెంబర్ తీసుకొచ్చి రైతు సేవాకాంద్రాల వద్ద అగ్రికల్చర్ అసిస్టెంట్ ను కలిసి చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఆర్.వి శివాజీ, ఎస్ వెంకట శివరాములు,వివఏలు వై.గోపి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వరంగల్ - నల్గొండ - ఖమ్మం ఎమ్మెల్సీ ఉపాధ్యాయ అభ్యర్థి శ్రీ పులి సరోత్తం రెడ్డి




వరంగల్ (జనం రిపోర్టర్) ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం లో భాగంగా నర్సంపేట నియోజకవర్గం లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కన్వీనర్స్ కట్ల రామచందర్ రెడ్డి, గుడిపూడి రాధాకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కల్యాణ మండపం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు వన్నాల శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సంపేట ఎమ్మెల్సీ ఇన్చార్జ్ చాడ శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్సీ ఇంచార్జి బైరి మురళి



కృష్ణ పాల్గొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించమని ఉపాధ్యాయులను అభ్యర్థించ వలసింది గా కార్యకర్తలను పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో... రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి తడక అశోక్, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్, వనపర్తి మల్లయ్య నియోజకవర్గంలోని వివిధ మండల అధ్యక్షులు మరియు కార్యకర్తలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 12 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో మండల తెదేపా ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్ అధ్యక్షతన బుధవారం ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రంపచోడవరం నియోజకవర్గం ఎంఎల్ఏ మిరియాల శిరీష దేవి భాస్కర్ ఆదేశాల మేరకు రాజవొమ్మంగి మండల పరిధిలోని పట్టభద్రుల ఓటర్లను కూటమి పార్టీల ఉమ్మడి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటు 1లో వేయాలని అభ్యర్డులను కోరారు ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంఛార్జి,ఎమ్మెల్సీ బూత్ ఇంఛార్జి ముప్పన కేశవ్,సర్పంచ్ లోతా లక్ష్మణరావు,జనసేన పార్టీ ప్రధానకార్యదర్శి పల్లా వెంకట సత్య అప్పారావు,బూత్ ఇంఛార్జిలు బలభద్రపు రాజు,వెచ్చం లోవరాజు,చెక్కా లోవరాజు తదితరులు పాల్గొన్నారు

## ఎస్ ఎస్ సి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్



– బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ): ఎస్ ఎస్ సి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ ఆదేశించారు. ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై అనుబంధశాఖల అధికారులతో జిల్లా స్థాయి కమిటీ సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా మార్చి 17వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఎస్ ఎస్ సి పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు జరుగుతాయన్నారు. ఈ ఏడాది బాపట్ల జిల్లాలో 16,799 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని, ఇందుకోసం 103 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఆరు ఫ్లయింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేశామన్నారు. 1,048 ఉంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. 26 మంది ఏఎన్ఎం లను పరీక్షా కేంద్రాల వద్ద నియమించాలని



ఆదేశించారు. అపాస్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 3 నుంచి 15వ తేదీ వరకు జరుగుతాయని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు 10 కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. 838మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్నారని చెప్పారు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నియమించామని, ప్రతి కేంద్రం పర్యవేక్షణ కొరకు అధికారులను నియమించామన్నారు. పోలీస్ బందోబస్తు ప్రత్యేకంగా నియమించాలని పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు. పగటి ఉష్ణోగ్రతలు అధికమయ్యే అవకాశం ఉన్నందున విద్యార్థుల కొరకు తాగునీటి సౌకర్యం, ప్రాథమిక చికిత్స కిట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలలోని మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలు ముందస్తుగా చేపట్టాలన్నారు.పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్ లు ఎట్టి పరిస్థితులలో అనుమతించేది లేదని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. విద్యార్థులే గాకుండా విధులు నిర్వహించే సిబ్బంది సైతం ఎవరూ సెల్ ఫోన్ లను పరీక్షా కేంద్రాలలోకి వెంట తీసుకురాకూడదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలలోకి ఫోన్లు తీసుకు వెళ్ళకుండా నివారించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. పరీక్షా కేంద్రాల ప్రధాన ద్వారం వద్ద ముందస్తుగా తనిఖీలు చేయాలన్నారు. ప్రశ్నా పత్రాలు లిక్ జరగకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూత వేయించాలన్నారు. మార్చి 11వ తేదీన ప్రశ్నాపత్రాలు బాపట్ల కేంద్రానికి చేరతాయని, స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచాలన్నారు. పరీక్ష కేంద్రాలకు సంబంధించిన ప్రశ్న పత్రాలు పోలీస్ స్టేషన్ లలో భద్రపరచాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ కి 24 గంటల పాటు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అంతరాయం లేకుండా ఆర్టీసీ బస్సులు నడపాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ ఐ ఓ యర్రయ్య, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షులు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక



గుడిబండ (జనం రిపోర్టర్ ): మండల కేంద్రము తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో మండలంలోని డీలర్లు పాల్గొని డీలర్ సంఘం యూనియన్ అధ్యక్షులను ఉపాధ్యక్షులు ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా డీలర్లు మాట్లాడుతూ మండలంలోని డీలర్లు అందరూ ఏకగ్రీవంగా మండల డీలర్లు సంఘం అధ్యక్షులుగా కె నాగేపల్లి కుమార్ ను ఉపాధ్యక్షులుగా గుడిబండ నాగరాజలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో మండల అధ్యక్షుడు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజలకు నిత్యావసర సరుకుల సక్రమంగా పంపిణీ చేసే విధంగా తమ వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు ప్రధాన కార్యదర్శి తిమ్మలాపురం అశ్వతప్ప,కార్యదర్శి రాళ్లపల్లి జైపాల్,ట్రెజరర్ మోపురుగుండు రఘు ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## 36 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు, డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి. కె. పరంధామ రెడ్డి



బాపట్ల జిల్లా:(జనం రిపోర్టర్ ):- 36 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి. కె. పరంధామ రెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు చీరాలలో గల వివిధ స్కూల్ మరియు కళాశాలల వద్ద వాహన తనిఖీలు నిర్వహించి రాష్ గా వాహనాలను నడుపుతున్న వారి పైన మరియు సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న వారి పైన అపరాధ రుసుము విధించడం జరిగిందని స్థానిక మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్ బి. రామ కృష్ణ రెడ్డి తెలిపారు. స్కూల్ మరియు కళాశాలల వద్ద వాహనాలను అధిక స్పీడ్ తో పాటు రాష్ గా నడుపుతున్నట్టు కంప్లయింట్ వస్తున్నాయని, అటు వంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. స్కూల్ మరియు కళాశాలల వద్ద విద్యార్థులు ఎక్కువగా రోడ్డు క్రాస్



చేయడానికి అవకాశం ఉంటుందని అటువంటి ప్రదేశాల్లో ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా వాహనాలను నెమ్మదిగా నడపాలని లేని యెడల చట్టాన్ని అతిక్రమించినట్లు అవుతుందని, ప్రమాదాలు జరగడానికి ఎక్కువ ని ఆయన అన్నారు. కొన్ని స్కూల్ వద్ద స్కూల్ జోన్ బోర్డులు లేనట్లు తాము గుర్తించామని, అటువంటి ప్రదేశాల్లో సంబంధిత డిపార్ట్మెంట్ అధికారుల తో మాట్లాడి స్కూల్ జోన్ బోర్డులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టూ వీలర్ నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ నడిపే వారు సీటు బెల్టు పెట్టుకోవాలని కోరారు. ఇంకా ఈ తనిఖీలలో అసిస్టెంట్ మోటారు వాహన తనిఖీ అధికారులు పి. అంకమ్మ రావు, బి. కిశోర్ బాబు, కె.రవి నాయక్ మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## చేవెళ్ల మండల కేంద్రంలో 6 కోట్ల నిధులతో మెడ్రాన్ బస్టాండ్ ను

### నూతన బస్టాండ్ ను ప్రారంభించిన చేవెళ్ళ శాసనసభ్యులు "కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి చేవెళ్ల ఫిబ్రవరి 12 (జనం రిపోర్టర్)చేవెళ్ళ పట్టణ కేంద్రంలో 6 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన మోడ్రన్ బస్టాండ్ ను ప్రారంభించిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్యఈ సందర్భంగా శాసనసభ్యులు "కాలే యాదయ్య మాట్లాడుతూ... నూతన బస్టాండ్ ను18 నెలల కాలంలో పూర్తి చేసుకున్నామని, ఈ బస్టాండ్ ను హెచ్ఎండి ఏనుండి 6 కోట్ల నిధులతో నిర్మించడం జరిగిందన్నారు. త్వరలో ఇందులో గ్రీనరీ ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని,అంతే కాక పాత భవనాన్ని కూడా తొలగించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా ప్రజలకు అందుబాటులో తీసుకు వస్థామన్నారు. 10




ప్లాట్ ఫాం రోజు 130 బస్సులు వస్తాయి,కొడంగల్,తాండూరు వికారాబాద్,హైదరాబాద్ , షాద్ నగర్ ప్రజలు ఉచిత బస్సు మహాలక్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ రంగా రెడ్డి జిల్లా లో ఎక్కడ లేని విధంగా నూతన మోడరన్ బస్టాండ్ నిర్మించారని తెలియజేసారు,మా ప్రాంతం నుండి కూరగాయలు, పండ్లు పండించే రైతులు ఉన్నారు, కాబట్టి అన్ని గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం కలించాలని కోరారు..చేవెళ్ళ లో నూతన బస్సు డిపో ఏర్పాటు చెయ్యాలని కోరారు. ..

## వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతం



నందలూరు, (జనం రిపోర్టర్ ):మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో బుధవారం మాఘ పౌర్ణమి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని వేద పండితులు బండాత్మకూరు శివకుమార్ శర్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వ్రతంలో మల్లికార్జున శెట్టి దంపతులు, గెలివి నాగ సురేంద్ర కుమార్ దంపతులు, మేడ వెంకట కుమార్ దంపతులు, గెలివి శివశంకర్ దంపతులు, ఎంబులూరు నరసింహ ప్రసాద్ దంపతులు,గెలివి నాగేంద్ర శెట్టి దంపతులు పాల్గొని సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని గెలివి మల్లికార్జున శెట్టి, నిర్మలా దంపతులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్, సెక్రటరీ గెలివి కుమార్, ఆర్యవైశ్య సంఘం మాజీ సెక్రెటరీ మేడ వెంకట కుమార్, గెలివి శివశంకర్, పాల్గొన్నారు.

## ప్రమాదపు అంచుల్లో పంట కాలువలు

### పంట కాలువలను కలుషితం చేస్తున్న అపార్ట్మెంట్

### పచ్చని పైరుకు అందించే సాగునీరులో కలుషిత నీరు పట్టించుకోని అధికారులులి



బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):బాపట్ల మండలం ఈస్ట్ బాపట్ల పంచాయతీ లోని వసుధ అపార్ట్మెంట్ కు సంబంధించిన మురుగునీరు (వేస్ట్ వాటర్)పచ్చని పైరుకు అందించే సాగునీరులో కలిపి కలుషితం చేస్తున్న కూడా పట్టించుకోని అధికారులు దీనిపై విజిలెన్స్ ఎంక్వయిరీ జరిపించి వసుధ అపార్ట్మెంట్ ని సీజ్ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గుదే రాజారావు డిమాండ్ చేశారు.కోట్ల రూపాయలతో వసుధ అపార్ట్మెంట్ నిర్మించి సెప్టిక్ ట్యాంక్ మరియు వేస్టేజ్ ట్యాంక్ నిర్మించుకోకుండా రైతులు పండించే పంట పొలాలకు మరియు గేదెలు పక్షులు రైతులు తాగే సాగు నీటిలో పైపులైన్ ద్వారా వేస్ట్ వాటర్ ని కలిపి కలుషితం చేసే అపార్ట్మెంట్ యజమానులపై క్రిమినల్ యాక్టు మరియు లిఅపార్ట్మెంట్ ని సీజ్ చేయాలని లేని పక్షాన న్యాయస్థానాన్ని ఆశ్రయించి లిఅపార్ట్మెంట్ ని సీజ్ చేసే వరకు బహుజన సమాజ్ పార్టీ వెనక్కి తగ్గేది లేదని హెచ్చరిస్తున్నాం

## రెవెన్యూ అధికారుల ఆకస్మిక తనిఖీలు



మొగల్తూరు ఫిబ్రవరి 12 జనం రిపోర్టర్: మొగల్తూరు మండల రెవెన్యూ అధికారులు బుధవారం లక్ష్మీ హరి ప్రియ రైస్ మిల్లు, గ్యాస్ ఏజెన్సీ, రేషన్ షాపులు, డోరెలివరి వాహనాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తహసీల్దార్ కె.రాజ్ కిషోర్, డిటి సుగుణ సంధ్యలు స్థానిక లక్ష్మీహరిప్రియ రైస్ మిల్లు, హెచ్ పి



గ్యాస్ ఏజెన్సీతో పాటు, 9 వ నంబరు రేషన్ దుకాణం, ఎండియు వాహనం 14లను తనిఖీలు చేసి స్టాక్లు పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో బుధవారం విస్తృత తనిఖీలు నిర్వహించామని ఆయా తనిఖీల్లో స్టాక్ నిల్వలు వ్యత్యాసం లేదన్నారు. ఆయన వెంట విఆర్వో దూసనపూడి సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## మొగల్తూరులో ఎరువుల షాపులు తనిఖీలు.



మొగల్తూరు, ఫిబ్రవరి 12 జనం రిపోర్టర్: మొగల్తూరు లోని పలు ఎరువుల షాపులను వ్యవసాయశాఖ ఏడిఏ అనిల్ కుమారీ బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంఆర్పి ధరలకే ఎరువులు విక్రయాలు జరపాలని ఆదేశించారు. మొగల్తూరు గ్రామంలోని కనకదుర్గా ట్రేడర్స్, సీతారామ ట్రేడర్స్, సహకార సంఘంలో యూరియా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందన్నారు. దాళ్వా సాగుకు రెండవ ధపా మందులు చల్లుతున్నారని పురుగుమందులు, కాంప్లెక్స్ ఎరువులు వావద్దని సూచించారు. రైతులు విధిగా ఈక్రాప్ నమోదు, యూనిక్ ఐడి పొందితేనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయ న్నారు.

## పలువురిని పరామర్శించిన కొత్తపల్లి



మొగల్తూరు, ఫిబ్రవరి 12 జనం రిపోర్టర్: మొగల్తూరు మండల వై సి పి అధ్యక్షుడు రేవు.నారాయణరాజును రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు బుధవారం పరామర్శించారు.ఇటీవల నారాయణరాజు తల్లి బేబి సరోజిని (70) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో బుధవారం మొగల్తూరు మండలం కొత్తోట గ్రామంలోని వారి నివాసంలో కొత్తపల్లి సుబ్బారాయుడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కాళీపట్నం తూర్పు గ్రామంలో కొప్పినీడి వెంకటేశ్వరరావు సోదర కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కొత్తపల్లి వెంట వన్నెంరెడ్డి శ్రీను, దేశింశెట్టి.శ్రీను, గురుజు.శ్రీను, కోపనాతి.శ్రీను, పోతురెడ్డి.సూరిబాబు తదితరులు

## మొరుసు సంజీవ రెడ్డిగారికి ప్రతిష్టాత్మక CITDగ్లోబల్ ఎడ్యుకేషనల్ & ట్రేడ్ ప్రమోషన్ అవార్డు




నార్పల,(జనం రిపోర్టర్ ):అనంతపురంలోని నార్పలలోని సరస్వతీ విద్యా మందిరం కరస్పాండెంట్ మరియు ధర్మవరం లోని జీవానంద పాఠశాల డైరెక్టర్ అయిన శ్రీ మొరుసు సంజీవ రెడ్డికి ప్రతిష్టాత్మక గ్లోబల్ ఎడ్యుకేషనల్ ట్రేడ్ ప్రమోషన్ అవార్డు–2025 లభించింది. ఈ ప్రతిష్టాత్మక గౌరవం 30 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతంలో విద్యను ప్రోత్సహించడం మరియు అభివృద్ధి చేయడంలో ఆయన చేసిన విశిష్ట సహకారానికి, అలాగే ఇతరులపై ఆయన స్ఫూర్తిదాయకమైన ప్రభావానికి నిదర్శనం. గ్లోబల్ ఎడ్యుకేషనల్ ట్రేడ్ ప్రమోషన్ అవార్డ్స్, ఇండియా కౌన్సిల్ ఫర్ ఇండస్ట్రియల్ ట్రేడ్ డెవలప్‌మెంట్ ద్వారా స్థాపించబడింది. విద్య మరియు వాణిజ్య అభివృద్ధిలో గణనీయమైన పురోగతిని సాధించిన వ్యక్తులను మరియు సంస్థలను గుర్తిస్తుంది. అవార్డు ఎంపిక ప్రక్రియలో న్యాయనిపుణుల బృందం కఠినమైన మూల్యాంకనాన్ని కలిగి ఉంటుంది, అత్యంత అర్హులైన అభ్యర్థులు మాత్రమే ఈ అవార్డు పొందేలా చూస్తారు.శ్రీ మొరుసు సంజీవ రెడ్డి సాధించిన ఘనత గ్రామీణ విద్య కోసం ఆయన చూపిన అంకితభావానికి నిలువెత్తు ఉదాహరణ. అతని ప్రయత్నాలు విద్యా ఫలితాలను మెరుగుపరచడమే కాకుండా అతని అడుగుజాడల్లో అనుసరించడానికి ఇతరులను ప్రేరేపించాయి.ఈ అద్భుతమైన విజయాన్ని సాధించిన మొరుసు సంజీవ రెడ్డికి మా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. ఈ అవార్డు అతని అవిశ్రాంత ప్రయత్నాలకు తగిన గుర్తింపు, మరియు విద్యారంగంలో ఆయన చేసిన విశిష్టమైన పనిని కొనసాగించడానికి ఇది అతనిని ప్రోత్సహిస్తుందని మేము విశ్వసిస్తున్నాము.ఈ నెల 12న తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ శర్మ చేతుల మీదుగా అందుకుంటున్నందుకు అనంతపురం మరియు సత్యసాయి జిల్లా విద్యావేత్తలు, తల్లితండ్రులు అధ్యాపక బృందం తమ ఆనందాన్ని తెలియచేస్తూ అభినందనలు తెలిపారు.మొరుసు సంజీవరెడ్డి గురించి: పాఠశాల ప్రారంభించిన మొదటి నుండి వారి పాఠశాల తరపున సంజీవ రెడ్డి గారు ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు ముందుండి నడిపించారు, ఇతరులు చేసిన మంచిపనులకు కూడా తమవంతు సహాయం చేయడంలో కూడా ఎప్పుడూ వారి విద్యాసంస్థ ద్వారా తమవంతు తోడ్పాటు అందించారు. కరోనా సమయంలో ప్రజలకు మాస్కులు, ఆనందయ్య మందులు పంచడంలో, శంకర్ ఐ హాస్పిటల్ వారిచే తమ పాఠశాలలో అనేక క్యాంపులు నిర్వహించడంలో, అనేక మంది పేద ప్రజలకు ఫ్రీ మెడికల్ క్యాంపులు నిర్వహించడంలో, గుజరాత్ భూకంప బాధితులకు మరియు కర్నూలు, కేరళ వంటి ప్రాంతాలలో వరద బాధితుల నిమిత్తం విరాళాలు సేకరించడంలో, వేసవి కాలంలో నార్పల గ్రామంలో జనాలకు నీటిని అందించడంలో, స్పోర్ట్స్ ఈవెంట్స్ జరిగినప్పుడు ఆటగాళ్లకు వారికి తగినంత వసతులు అందించడంలో, ఇలా అనేక సేవా కార్యక్రమాలలో పాలు పంచుకుంటూ విద్యా రంగలో 30 సంవత్సరాలుగా వారు అందించిన సేవలకు గుర్తింపుగా ఇలా అవార్డు పొందడం వారికి ఆనందంగా ఉందని, ఇలాంటి గుర్తింపు సమాజంలో ఇంకా ఎంతోమందికి సహాయం చేయడంలోనూ మరియు మరెంతోమందికి సేవ చేసే మార్గం వైపు స్ఫూర్తినివ్వాలని కోరుకుంటున్నట్టు సంజీవరెడ్డిగారు ఈ సందర్భంగా తెలియజేశారు.

## : కింద్ర సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 12 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని కింద్ర సచివాలయాన్ని మండల ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ తనిఖీల్లో భాగంగా రికార్డులు పరిశీలించారు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు విధినిర్వహణ అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు అనంతరం ఎస్ డెబ్యూ పి సి షెడ్లు పనితీరు పరిశీలించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు తగు సూచనలు తెలిపారు

## విద్యుత్ సబ్ స్టేషన్ తనిఖీ చేసిన ఏడి



గుడిబండ (జనం రిపోర్టర్ ):మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా విద్యుత్ శాఖ ఏడి రఘు తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఆయన విద్యుత్తు కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు అలాగే మందలపల్లి, జంబలబండ,మోరుబాగలు,విద్యుత్ సబ్ స్టేషన్ లో ఆపరేటర్లతో సమావేశం నిర్వహించి మండలంలో రైతులకు వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అందించాలని సూచించారు కార్యక్రమంలో గుడిబండ ఏఈ విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఐఐటీ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో విజ్ఞాన్ విద్యార్థుల ప్రభంజనం.



పొన్నూరు ఫిబ్రవరి 12. జనం రిపోర్టర్:2025 జనవరి నెలలో జరిగిన జాతీయ స్థాయి ఐఐటీ జేఈఈ మెయిన్స్ పరీక్షలో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త జి.శ్రీకూర్మనాథ్ తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని ఇంటర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులతో ఆయన అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన్ విద్య సంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ 2025 జనవరిఐఐటీ జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన వై. విష్ణు కార్తీక్ (99.45), ఆర్. శ్రీకాంత్ ( 98.38), కె విష్ణువర్ధన్ ( 96.78), ఎస్. ప్రేమ్ కుమార్ (96.33), ఏస్ డీ అర్షాద్ (96.29), బాషా ( 96.13), ఉమేష్ నారాయణ్ ( 95.92), వీ. కౌశిక్ ( 93.47), గౌతం రెడ్డి (93.28), నాగ జస్వంత్ (91.18), అవినాష్ (91.08), ఉమేష్ చౌదరి( 90.50), రిక్విత్ (90.03) పర్సంటైల్‌తో ప్రభంజనం సృష్టించారని పేర్కొన్నారు. ఐఐటీ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన 25 శాతం మంది విద్యార్థులు 90 శాతంకు పైగా పర్సంటైల్ సాధించారని వెల్లడించారు. సాధారణ విద్యార్థులతో తాము ఈ అసాధారణ ఫలితాలు సాధించామని తెలిపారు. పోటీ పరీక్షల కోసం తాము ఇస్తున్న ప్రత్యేక శిక్షణల ఫలితంగానే తమ విద్యార్థులు జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటగలుగుతున్నారని పేర్కొన్నారు. ఐఐటీ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో సత్తాచాటేందుకు వీలుగా కాలేజీలో విద్యార్థులకు 30కి పైగా మాక్ టెస్టులు నిర్వహించామని పేర్కొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య, ప్రిన్సిపాల్ జె. మోహన్ రావు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి : పుచ్చా విజయ్ కుమార్



వేలేరుపాడు (జనం రిపోర్టర్ ):వేలేరుపాడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉభయగోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు,ఈ సమావేశానికి పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ, పుచ్చ విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని,వారు మాట్లాడుతూ ఉభయ గోదావరి పట్టభద్రుల అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరాన్ని అభ్యర్థిగా నియమించారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి సహకారంతో కూటమి అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖరాన్ని ప్రతిపాదించడం జరిగిందని రాజశేఖరం ఒక సామాన్య కార్యకర్త ఆయన పనితీరుని బట్టి చంద్రబాబు ఒక సముచిత స్థానం కల్పించాలని ఆలోచనతో విద్యావంతుడు కావడంతో ఎమ్మెల్సీగా అభ్యర్థి గా ఆయన్ని నిలబెట్టడం జరిగిందన్నారు,ఈ ఎన్నికల్లో పార్టీల సింబల్స్ ఉండవు కాబట్టి పేరాబత్తుల రాజశేఖరం యొక్క ఫోటో సీరియల్ నెంబర్ ఒకటి అని మాత్రమే ఉంటుందని,మొదటి ప్రాధాన్యత ఓటును రాజశేఖరానికే వేయాలని కోరారు,ఎన్నికలు డిగ్రీ పూర్తి చేసుకొని ఓటు హక్కు కలిగిన వారు మరియు ఉపాధ్యాయులు ఓటు వేసే అవకాశం ఉంటుందని అన్నారు, పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ని గెలిపించుకునేలా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని వారు అన్నారు.వేలేరుపాడు మండలంలో మొత్తం 198 ఎమ్మెల్సీ ఓట్లు ఉన్నాయని అవి మొత్తం కూటమి అభ్యర్థికే పడేలా కృషి చేయాలన్నారు ,ఈ సమావేశంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు అమరవరపు అశోక్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు గణేషుల, ఆదినారాయణ, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఓలేటి, నాగ దుర్గఅనిల్, జనసేన అధికార ప్రతినిధి మేచినేని సంజయ్, ప్రధాన కార్యదర్శులు క్రాంతి, శివరామ్, భాను, చంటి,సాయి, సుధాకర్, టీడీపీ నాయకులు సంజీవులు,సుధాకర్, వెంకటేశ్వరరావు, వెంకన్న,, నాగేశ్వరారు అలాగే కొయ్యలగూడెం బీజేపీ ముఖ్య నాయకులు ఆరేటి, ఏసుబాబు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ని గెలిపించండి



కుక్కునూరు (జనం రిపోర్టర్ ):కుక్కునూరు మండలం కేంద్రం నందు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరారు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ రాష్ట్ర పరిశీలకులు పుచ్చా విజయకుమార్, పోలవరం ఎమ్మెల్సీ పరిశీలకులు వెంకటనారాయణ హాజరయ్యారు. ఈ సదస్సును ఉద్దేశించి ఎమ్మెల్సీ రాష్ట్ర పరిశీలకులు విజయకుమార్ మాట్లాడుతూ కుక్కునూరు మండలంలో ఉన్నటువంటి ఎమ్మెల్సీ ఓటుకు అర్హులైన ప్రతి ఒక్కరు కూడా ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, మన మండలంలో ఏ సమస్యకు పరిష్కారం కావాలన్నా, స్కూలు విషయంలో ఎలాంటి సమస్య ఉన్న వాటిని పరిష్కరించే దమ్మున్న వ్యక్తి మన పేరాబత్తుల రాజశేఖర్ అని కొనియాడారు.విజయ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం లో విద్యా వ్యవస్థను గత పాలకులు నాశనం చేశారన్నారు, అనంతరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి, నాగేశ్వరరావు మాట్లాడుతూ కుక్కునూరు మండలంలో ఏ అభివృద్ధి కార్యక్రమం జరిగిన అది తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, మన మండలంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా పరిష్కారం చూపే వ్యక్తి మన పెరాబత్తుల రాజశేఖరే అని,మన మండలంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క ఎమ్మెల్సీ ఓటు పేరాబత్తుల రాజశేఖర్కి వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముల్లిశెట్టి నాగేశ్వరరావు , కుక్కునూరు మండలం ఉప సర్పంచ్ పిచ్చుక,రాజు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, పులి శ్రీను , జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ , జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మోదుంపరపు వెంకన్న బాబు, మంత్రి గోపాల కృష్ణ,బిజెపి పార్టీ మండల అధ్యక్షులు తూము వెంకన్న,కుంజా వెంకట్,కొయ్యలగూడెం బీజేపీ ముఖ్య నాయకులు ఆరేటి, ఏసుబాబు, లక్ష్మణా చారి, రామాచారి,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ పుట్టిన రోజు పురస్కరించుకుని ప్రముఖుల అభినందనలు.




ఎటపాక(జనం రిపోర్టర్ ):ఎటపాక: ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ పుట్టిన రోజు సంధర్భంగా బుధవారం పలువురు ప్రముఖులు,రాజకీయ నాయకులు అభిమానులు,శ్రేయోభిలాషులు జమాల్ ఖాన్ కు శుభాకాంక్షలు తెలిపారు.వైద్య పరంగా తనదైన శైలిలో రాణిస్తూ అలానే తన జమాల్ ఖాన్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా విపత్తుల సమయంలోనూ ,ఆపదల్లో ఉన్న కుటుంబాలకూ తన సేవా కార్యక్రమాలు ద్వారా ఆర్థిక ,వస్తు సామాగ్రిని అందిస్తూ ఆపద్బాంధవుడులా వెన్నంటి ఉంటూ జన హృదయంలో నిలవడం ద్వారా ఆయన అందరికీ చేరువయ్యారు.మానవ సేవే మాధవ సేవ అని ఆయన అంటుంటారు.ప్రజలతో మమేకం ఐన ఆయనకు అందరూ తమ అభినందనలు తెలిపారు.

## బోరంపల్లిలో అనారోగ్య బాధితుడికి భరోసా కల్పించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్...

కళ్యాణదుర్గం ఇంచార్జ్ ):రెండేళ్లుగా బాధితుడికి రూ.12వేలు విలువ గల మందులు అందజేస్తున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్. ...హర్షం వ్యక్తం చేసిన బోరంపల్లి గ్రామస్తులు. ...కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామంలో అనారోగ్య బాధితుడికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ భరోసా కల్పించారు. వివరాల్లోకెళ్తే... కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామానికిచెందిన మహేంద్ర గత కొంత కాలంగా లివర్ వ్యాధితో బాధపడుతుండగా మీసేవ బాబు ద్వారా విషయం తెలుసుకొని రెండేళ్ల క్రితం ఆర్థిక సాయం చేశారు. ప్రతి నెల రూ.12వేలు మందులకు ఖర్చు అవుతుందని ప్రతి నెల మందులు ఇప్పించాలని బాధిత కుటుంబ సభ్యులు బద్దే నాయక్ ను కోరగా స్పందించిన ఆయన ప్రతి నెలకు సరిపడే మందులను అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అప్పటి నుండి రెండేళ్లుగా అనారోగ్య బాధితుడికి రూ.12వేలు విలువ గల మందులు అందజేస్తున్నారు. నేడు అపోలో ఫార్మసి లో అనారోగ్య బాధితుడికి అప్పల్లో ఫార్మసీ సిబ్బంది చేతుల మీదుగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ అందజేశారు.దీంతో బోరంపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త చదారాలు, దుర్గంధపు నీరు.. ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు...

దుంబ్రిగుడ :మండల కేంద్రం దుంబ్రిగూడ పై వీధిలో డ్రైనేజీల్లో చెత్త చెదారం తో పాటు మురుగునీరు చేరుకోవడంతో పలు దుర్వాసనలు వెదజల్లుతుండడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చలికాలం పోయి వేసవికాలం ప్రారంభం కావడంతో డ్రైనేజీల్లో చెత్త చెదారం పేరుకుపోవడం వల్ల మురుగునీరు అక్కడ నిల్వ ఉండిపోవడం వల్ల దోమలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని, దీంతో మలేరియా డయోరియా టైఫాయిడ్ వంటి రోగుల బారిన పడే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ అధికారులు స్పందించి ప్రతినిత్యం డ్రైనేజీల్లో పూడుకుపోయిన చెత్తాచెదారాలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో ఎటువంటి మలేరియా డైయూరియా వంటి వ్యాధుల బారిన పడకుండా ఉండొచ్చని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## నవ వదువు విజయ లక్ష్మి కి బంగారు తాళిబొట్టు అందజేత...! డాక్టర్ కందుల, నాగరాజు...!

విశాఖపట్నం, దక్షిణ్ ):మదురవాడ కొమ్మాది ప్రాంతానికి చెందిన నవ వధువు విజయలక్ష్మికి విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు, నళిని దేవి దంపతులు బంగారు తాళిబొట్టు, పట్టు వస్త్రాలు, పసుపు కుంకుమ అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూగత నాలుగు దశాబ్దాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్విరామంగా చేపడుతున్నట్లు చెప్పారు. పుష్పవతి అయిన అమ్మాయిలకు వెండి పట్టీలు, పట్టు వస్త్రాలు, నవ వదువులకు బంగారు తాళి బొట్లు, పట్టు వస్త్రాలు, పసుపు కుంకుమ అంద చేస్తున్నట్లు తెలిపారు.రాజకీయాలు కతీతంగా 32వ వార్డుతో పాటు దక్షిణ నియోజకవర్గం అంతా కూడా పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు.పేద విద్యార్థులకు, నిరుపేద వృద్ధులకు, గర్భిణీలకు, దివ్యాంగులకు ఇలా ఎంతో మందికి తన సొంత నిధులతో సేవా కార్యక్రమాలు చేపడుతూ వారికి అండగా ఉన్నట్లు తెలిపారు.తాను చేస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రజల నుంచి కూడా మంచి స్పందన వస్తుందన్నారు.తన సేవలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వధువు తల్లి దేవి,అలాగే ఆదిబాబు,టమాటా అప్పారావు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బాల్యవివాహాలు, సైబర్ నేరాలు పై ఆడియో, వీడియో ద్వారా అవగాహన కార్యక్రమం.

రావికమతం):జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు మేరకు పాఠశాల, హైస్కూల్ విద్యార్థులకు బాల్యవివాహాలు, సైబర్ నేరాలు,గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఫోక్సో, మత్తు పదార్థాలు వినియోగం పై ఆడియో, వీడియో ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రావికమతం పోలీస్ స్టేషన్ పరిధిలో తట్టబంద, తోటకూరపాలెం హైస్కూల్ విద్యార్థులకు, కొత్తకోట పోలీసుస్టేషన్ పరిధిలో జూనియర్ కళాశాల ,జెడ్పి హైస్కూల్, అర్క్ బర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు కు టీవీ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళ పోలీస్ కిరణ్ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే పనులను పరిశీలించిన ఆర్డీవో

కళ్యాణదుర్గం ఇంచార్జ్ ): కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి. జి.వసంత బాబు డివిజన్ పరిధిలోని బ్రహ్మసముద్రం మండలం నందు గల గుండిగానిపల్లి గ్రామం నందు జరుగుతున్నటువంటి రీ–సర్వే పనులను పర్యవేక్షించడం జరిగినది. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి వారు మాట్లాడుతూ సర్వే కు వెళ్ళే ముందు సంబంధిత రైతులకు తప్పకుండ సమాచారం ఇవ్వాలని, హాజరు కానీ రైతులకు కనీసం 3 సార్ల వరకు అవకాశం ఇవ్వాలని, రీ–సర్వే పనులను పూర్తి చేయాలనీ అధికారులను అదేశించారు మరియు రీ–సర్వే కు హాజరు అయ్యి అధికారులకు సహకరించాలని రైతులను కోరడం జరిగినది. సదరు కార్యక్రమం నందు డివిజనల్ సర్వేయర్, కళ్యాణదుర్గం వారు, బ్రహ్మసముద్రం మండల సర్వేయర్, గుండిగానిపల్లి గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్లు మరియు గ్రామ ప్రజలు(రైతులు) పాల్గొనడం జరిగినది.

## సంక్రాంతి సంబరాలుతో చరిత్ర సృష్టించిన డర్హామ్ తెలుగు అసోసియేషన్...!

విశాఖపట్నం,:డర్హామ్ తెలుగు అసోసియేషన్ 2025 సంక్రాంతి సంబరాల్లో భాగంగా సాంస్కృతిక వేడుకల్లో మరోసారి కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది, ఈరోజు కెనడాలోని డర్హామ్ టొరంటో ప్రాంతంలోజరిగిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమానికి ప్రఖ్యాత తెలుగు గాయకురాలు బాహుబలి ఫేమ్ , బిగ్ బాస్ ఫేమ్ దామిని భాట్లను గౌరవ అతిథిగా తీసుకువచ్చిన మొదటి తెలుగు సంఘంగా అవతరించింది. ఈ గొప్ప వేడుక భారతీయ సంప్రదాయాన్ని గౌరవించడమే కాకుండా, అపూర్వమైన స్థాయిలో ఐక్యత, ప్రతిభ మరియు సమాజ నిర్మాణం లోఒక వేదికను సృష్టించింది.మొదటిసారిగా, ఈ ప్రాంతంలోని అన్ని ప్రధాన తెలుగు సంఘాల అధ్యక్షులు ఒకే వేదికపైకి వచ్చి, మన సాంస్కృతిక వారసత్వం పోటీ ద్వారా కాకుండా సహకారం మరియు సామూహిక వేడుక ద్వారా వృద్ధి చెందుతుందని నిరూపించారు. ద్వైపాక్షిక మద్దతు యొక్క ముఖ్యమైన ప్రదర్శనలో, కెనడా యొక్క వైవిధ్యమైన బహుళ సాంస్కృతిక ప్రకృతి దృశ్యంలో తెలుగు సంస్కృతి పాత్రను మరింత పటిష్టం చేస్తూ, లిబరల్ మరియు కన్జర్వేటివ్ పార్లమెంటు సభ్యులకు ఆతిథ్యం ఇచ్చే గౌరవం కూడా మాకు లభించిందని ఏపీఎన్ఆర్టీఎస్ కో ఆర్డినేటర్,అసోసియేషన్ ప్రెసిడెంట్స్వాతి మిరియాల పేర్కొన్నారు సంప్రదాయం గురించి మాత్రమే కాదు, సమాజానికి తిరిగి ఇవ్వడం గురించి. చిన్న వ్యాపారాలు, ఉద్భవిస్తున్న వ్యవస్థాపకులు మరియు స్థానిక విక్రేతలు తమ పనిని ప్రదర్శించడానికి మేము గర్వంగా ఒక వేదికను అందించామన్నారు. స్థానిక ప్రతిభను మరియు యువ ప్రదర్శనకారులను ప్రోత్సహించడం ద్వారా, వచ్చే తరం వేదికపై ప్రకాశిస్తూనే మన మూలాలతో అనుసంధానించబడి ఉండేలా చూసుకుంటామన్నారు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌతమి ఎర్రంశెట్టి మాట్లాడుతూ ప్రతిభ, వ్యాపారాలు, నాయకులు మరియు సంఘాలను ఒకే పైకప్పు క్రిందకు తీసుకురావడం సంక్రాంతి సంబరాలను చాలా ప్రత్యేకమైనదిగా చేస్తుంది. కెనడాలో తెలుగు సంస్కృతి మనుగడ సాగించడమే కాకుండా, వృద్ధి చెందుతుందని నిర్ధారించుకోవడానికి మేము ప్రతి సంవత్సరం సరిహద్దులను దాటడానికి గర్విస్తున్నామన్నారుసీఏజి కల్చరల్ అసోసియేషన్ ఆఫ్ జిటియే ప్రెసిడెంట్ సౌరబ్ బేడీ మాట్లాడుతూమనం ముందుకు చూస్తున్నప్పుడు, డర్హామ్ తెలుగు అసోసియేషన్ తెలుగు సాంస్కృతిక వేడుకలను పెంచడానికి, సమాజ నిశ్చితార్థానికి పెద్ద అవకాశాలను సృష్టించడానికి మరియు కెనడాలో మన సంప్రదాయాల సారాంశం అభివృద్ధి చెందుతూనే ఉండేలా చూసుకోవడానికి కట్టుబడి ఉందన్నారు.కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ లు జనార్ధన్ నలం,సివేంద్ర పాండే, ట్రెజరర్ భాను ప్రియ పిల్లలమర్రి, సెక్రటరీ సాయి భార్గవి,కల్చరల్ సెక్రటరీ ప్రేరణ దత్తాత్రేయ,కల్చరల్ కోఆర్డినేటర్ప్రియ వడ్డే, సోషల్ మీడియా హెడ్ హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయురాలుసంది పాము కు బంగారు నంది పురస్కారం.

ఎన్టీఆర్ జిల్లా. జి .కొండూరు ప్రతినిది11 జిల్లాల ఉత్తమ ఉపాధ్యాయురాలు లిల్లిమ్మ సంది పాముకు ఉత్తమ బంగారు నంది పురస్కారం లభించింది. ఆమె 27 ఏళ్లపాటు తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో పలు విద్యాలయాల్లో ఎంతో మందిని విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారు, అలాగే ఆమె చేస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలకు గాను హైదరాబాదులో గల చిక్కడ పల్లి లోని త్యాగరాయ గానసభ లో బుధవారంఅ తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ రత్నం, ఉషారాణి ల ఆధ్వర్యంలో లి ల్లిమ్మకు బంగారు నంది అవార్డు తోపాటు, జ్ఞాపిక ను ప్రశంస పత్రాన్ని ఆమెకు అందజేశారు. తనకు ఈ బంగారు నంది అవార్డు లభించడం పట్ల లిల్లిమ్మ సంతోషం వ్యక్తం చేశారు సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు.

## అయోధ్య శ్రీరామ మందిర ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్ర దాస్ వైకుంఠ ప్రాప్తి చెందారు

**అమలాపురం: అయోధ్య శ్రీరామ మందిర ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్ర దాస్ వైకుంఠప్రాప్తి చెందారు. తాత్కాలిక ఆలయం నుండి నేటి రామమందిరం వరకు నిరంతరం శ్రీరామునికి అంకితమైన జీవితాన్ని గడిపి మన అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఆయన పవిత్ర ఆత్మకు సద్గతులు కలగాలని బిజెపి సీనియర్ నాయకులు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ యాళ్ల దొరబాబు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు సంతాపం తెలిపారు**

## ఉచిత పథకాల వల్ల ప్రజలు పనిచేయడానికి ఇష్టపడటం లేదు : సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ : ఎన్నికలకు ముందు ఉచితాలను ప్రకటించే పద్ధతిపై సుప్రీం కోర్టు బుధవారం ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఉచిత రేషన్, డబ్బు అందుతుండటంతో ప్రజలు పని చేయడానికి ఇష్టపడటం లేదని కోర్టు పేర్కొంది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులైన ప్రజలకు ఆశ్రయం కల్పించే హక్కుకు సంబంధించిన పిటిషన్ ను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్ లతో కూడిన ధర్మాసనం విచారించింది. " దురదృష్టవశాత్తు ఈ ఉచిత పథకాల కారణంగా ప్రజలు పని చేయడానికి ఇష్టపడడం లేదు " అని జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. వారు ఎలాంటి పని చేయకుండానే ఉచిత రేషన్, డబ్బు పొందుతున్నారని.. ప్రభుత్వం ప్రజలను ప్రధాన స్రవంతిలోకి చేర్చి దేశాభివృద్ధికి దోహదపడేలా ప్రేరేపించాలని ధర్మాసనం పేర్కొంది. ప్రజలకు మంచి సౌకర్యాలు అందించాలనే ప్రభుత్వ ఉద్దేశం మంచిదే.. కానీ వారిని సమాజంలోని ప్రధాన స్రవంతిలో భాగం చేసి దేశ అభివృద్ధికి దోహదపడటానికి అనుమతిస్తే మంచిదా కాదా.. ? అంటూ ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి మంచిది కాదు అని స్పష్టం చేసింది.

## మార్చిలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్




అమరావతి : ఎపిలో 16,247 టీచర్ పోస్టుల భర్తీకి రానున్న మార్చి నెలలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. జూన్ నాటికి నియామక ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపింది. జీఓ 117కు ప్రత్యామ్నాయం తీసుకొస్తామని పేర్కొంది. విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ గతంలో టీచర్లకు 45 రకాల యాప్ లు ఉండేవని, వాటన్నింటినీ కలిపి ఒకే యాప్ గా మార్చేశామని తెలిపారు. త్వరలో టీచర్ల బదిలీల చట్టం తెస్తున్నామన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై బిల్లు పెడతారని వెల్లడించారు. వీసీల నియామకం పూర్తయ్యాక అన్ని విశ్వవిద్యాలయాలకు ఏకీకృత చట్టం అమలు చేస్తామని చెప్పారు. మార్చిలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్న విద్యాశాఖ.. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా ఉండేలా జాగ్రత్త తీసుకుంటుంది. 16,247 ఉపాధ్యాయ పోస్టుల్లో . స్కూల్ అసిస్టెంట్లు (ఎస్‌ఏ)- 7,725, సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీ)- 6,371, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ)- 1,781, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీ)- 286, వ్యాయామ ఉపాధ్యాయులు (పీఈటీ)- 132, ప్రిన్సిపాల్స్- 52 పోస్టులు ఉన్నాయి.

## కేరళ అభివృద్ధిలో కొత్త మైలురాయి

### కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్






తిరువనంతపురం: 'ఇన్వెస్ట్ కేరళ గ్లోబల్ సమ్మిట్' కేరళ అభివృద్ధిలో కొత్త మైలురాయిగా మారుతుందని ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. ఈ మేరకు ఆయన ఫేస్‌బుక్‌లో పోస్టుని షేర్ చేశారు. ఈ శిఖరాగ్ర సమావేశం రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడానికి, కేరళను పెట్టుబడికి అనుకూలమైన రాష్ట్రంగా బలోపేతం చేయడానికి మార్గం సుగమం చేస్తుందని ఆయన అన్నారు. ఫిబ్రవరి 21, 22 తేదీల్లో కొచ్చిలోని లులు బోల్గట్టి ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ శిఖరాగ్ర సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఫేస్‌బుక్ పోస్ట్ లో "కేరళ అభివృద్ధికి ఆటంకం కలిగించే అనేక ధోరణులను సరిదిద్ది ఎనిమిది సంవత్సరాలు గడిచాయి. నేడు, కేరళ పరిశ్రమకు అనుకూలం కాదనే ముందస్తు భావనలన్నీ మరచిపోయాయి. దేశంలోని ఉత్తమ పెట్టుబడికి అనుకూలమైన రాష్ట్రాలలో ఒకటిగా మనం మారాము. రాష్ట్ర ప్రభుత్వ సంకల్ప శక్తి, ప్రణాళికా నైపుణ్యం కారణంగా ఈ విజయం సాధ్యమైంది. ఆ ప్రయత్నాలకు మరింత శక్తి, దిశానిర్దేశం చేసే 'ఇన్వెస్ట్ కేరళ గ్లోబల్ సమ్మిట్' ఫిబ్రవరి 21,22 తేదీలలో కొచ్చిలోని లులు బోల్గట్టి ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించబడుతోంది. దీని ద్వారా కేరళ యొక్క బాధ్యతాయుతమైన అభివృద్ధి వృద్ధి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ శిఖరాగ్ర సమావేశం రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడానికి, కేరళను పెట్టుబడి అనుకూల రాష్ట్రంగా బలోపేతం చేయడానికి మార్గం సుగమం చేస్తుంది. దీనికి ముందు, దేశంలోని వివిధ ప్రాంతాలలో, గల్ఫ్ ప్రాంతంలో అంతర్జాతీయ నిపుణులు పాల్గొన్న పెద్ద కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. తొమ్మిది దేశాల సహకారంతో కేరళ ఈ పెద్ద శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహిస్తోంది. పరిశ్రమల అధిపతులు, పెట్టుబడిదారుల భాగస్వామ్యంతో రెండు రోజుల శిఖరాగ్ర సమావేశంలో వివిధ మార్పిడి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. 2016లో వామపక్ష పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, కేరళ పారిశ్రామిక వృద్ధి అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది. పారిశ్రామిక వాతావరణాన్ని మెరుగుపరచడానికి వామపక్ష ప్రభుత్వం చేపట్టిన జోక్యాలకు జాతీయ, అంతర్జాతీయ ప్రశంసలు లభించాయి. 'ఇన్వెస్ట్ కేరళ గ్లోబల్ సమ్మిట్' కేరళ అభివృద్ధి పురోగతిలో ఒక కొత్త మైలురాయిగా మారుతుంది." అంటూ ఆయన పేర్కొన్నారు.

## మహాకుంభమేళాలో తదుపరి పవిత్ర స్నానం ఎప్పుడు



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో ఈరోజు (బుధవారం) భక్తులు మాఘపౌర్ణమి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఈరోజు ఉదయం 10 గంటల నాటికి 1.20 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారు. మాఘపౌర్ణమి పుణ్య స్నానాల సందర్భంగా కుంభమేళా అధికారులు హెలికాప్టర్‌లో భక్తులపై పుష్పవర్షం కురిపించారు. ప్రస్తుతం త్రివేణీ సంగమంలో పవిత్రస్నానాలు ఆచరించేందుకు భక్తులు బారులు తీరారు. ఈరోజు సుమారు రెండు కోట్ల మంది పుణ్య స్నానాలు ఆచరిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. మహాకుంభమేళా ప్రారంభమైనది మొదలు ఇప్పటివరకూ మూడు అమృత స్నానాలు పూర్తయ్యాయి. దీంతో తదుపరి పుణ్య స్నానం ఎప్పుడనే సందేహం చాలామందిలో ఉంది. కుంభమేళా నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం ఫిబ్రవరి 26న తదుపరి పవిత్ర స్నానాలు ఉండనున్నాయి. ఆరోజు మహాశివరాత్రి కావడం విశేషం. శివుని భక్తులు ఆరోజును ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు. అదేరోజున కుంభమేళాలో పవిత్ర స్నానం చేసేందుకు శివభక్తులు ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో శివరాత్రి రోజున కుంభమేళాకు లెక్కకుమించినంతమంది భక్తులు తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.

# రాజ్యాంగ ఉల్లంఘనులు



రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన గవర్నర్లు రాజ్యాంగేతర శక్తుల్లా మారి సొంత పద్ధతులు అనుసరిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలకు అడుగడుగునా అడ్డుపడుతూ వీటో చేస్తుండటం దారుణం. బిజెపియేతర పార్టీలు అధికారంలో ఉన్నచోట ఆయా చట్టసభలు చేసిన బిల్లులను గవర్నర్ల ద్వారా తొక్కిపెట్టడం అక్కడి పరిపాలనా వ్యవహారాలను స్తంభింపజేయడం రాజ్‌భవన్‌ల ద్వారా ఆధిపత్యం చెలాయించాలన్న కుట్రే! రాజ్యాంగ పద్ధతులను అనుసరించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించాలని సుప్రీంకోర్టు ఆదేశించినా కేరళ గత గవర్నర్ ఆరిఫ్‌ఖాన్, తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి పెడచెవినపెట్టారు. 2020 జనవరి 2023 ఏప్రిల్ మధ్య కాలంలో 12 బిల్లులను గవర్నర్ ఆమోదం కోసం తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీ పంపించింది. యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల సహా పలు బిల్లులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచడం, ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో 2023 నవంబర్‌లో సుప్రీంకోర్టును రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రయించింది. ఈ పరిణామాలతో రెండు బిల్లులను రాష్ట్రపతికి పంపించి, పది బిల్లులకు ఆమోదం తెలపకుండా తొక్కిపెట్టారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశమై ఆ పది బిల్లులను మరోసారి ఆమోదించి, గవర్నర్‌కు పంపగా, పరిశీలన కోసం రాష్ట్రపతికి పంపించారు. రాష్ట్రపతి ఒక బిల్లును ఆమోదించి, ఏడు బిల్లులు తిరస్కరించారు. మిగిలిన రెండు బిల్లులను పరిశీలించనే లేదు. రాజ్యాంగంలోని 200వ అధికరణ (బిల్లులకు గవర్నర్ అనుమతి)లోని మొదటి నిబంధన ప్రకారం బిల్లులు తన ఆమోదానికి వచ్చినప్పుడు గవర్నర్ అనుసరించాల్సిన మూడు పద్ధతులున్నాయి. ఒకటి ఆ బిల్లులను ఆమోదించడం, రెండోది వెనక్కి పంపించడం, మూడోది పరిశీలించాల్సిందిగా కోరుతూ రాష్ట్రపతికి నివేదించడం. ఒక బిల్లు ఉభయ సభల్లో రెండోసారి ఆమోదం పొందితే.. గవర్నర్ చెప్పిన మార్పులు చేసినా, చేయకపోయినా దాన్ని ఆమోదించాల్సిందేనని, తిరస్కరించే హక్కు లేదని 200 ఆర్టికల్ నిర్దేశిస్తోంది. ఆ 10 బిల్లులకు ఆమోదం తెలపకుండా నిలుపుచేస్తున్నామని మాత్రమే గవర్నర్ చెప్పారని, వాటిని తిరిగి వెనక్కి ప్రభుత్వానికి పంపలేదని, రాష్ట్రప్రభుత్వం ఆయన ఉద్దేశాలను తప్పుగా భావించి, మరోసారి ఆమోదించి పంపిందని గవర్నర్ తరపున అటార్నీ జనరల్ సుప్రీంకోర్టులో తాజాగా వాదనలు వినిపించడం బుకాయింపు. అసెంబ్లీ ఆమోదించి పంపిన బిల్లులకు తన సమ్మతి తెలపకుండా మూడేళ్లపాటు ఎందుకు అట్టిపెట్టుకున్నారు? సరిగా లేవని కనుగొనడానికి మూడేళ్లు ఎందుకు పట్టింది? గవర్నర్ విచక్షణ నిర్దిష్ట విషయాలకు మించి ఉంటుందా? అని ప్రశ్నిస్తూనే నిరవధికంగా అట్టిపెట్టుకోవడం తీవ్ర ఆందోళనకరమన్న సుప్రీం వ్యాఖ్యలు చీవాట్లు పెట్టడం లాంటిదే! రాష్ట్ర రాజకీయాల్లో చీటికీ మాటికీ తలదూర్చడం, రాష్ట్ర ప్రభుత్వం సాఫీగా పనిచేయకుండా అడ్డుపడటం తమిళనాడుతోపాటు కేరళ, పంజాబ్, కర్ణాటక, తెలంగాణ, ఢిల్లీ తదితర రాష్ట్రాల్లో నిత్యకృత్యమైంది. రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన అంశాలను వదిలేసి తమిళనాడు, కేరళ గవర్నర్లు ప్రసంగించడం, వాకౌట్లు చేయడం, ఎన్నికైన ప్రభుత్వాలను తీవ్రంగా విమర్శించడం అందరికీ తెలిసిందే. తమిళనాడులో రాష్ట్ర ప్రభుత్వ సిఫారసు లేకుండా మంత్రిని డిస్మిస్ చేయడం, రాష్ట్రపతి పాలన విధిస్తామని పంజాబ్ గవర్నర్ బెదిరించడం రాజ్యాంగ విరుద్ధ చర్యలకు పరాకాష్ట. గవర్నర్ల తీరుపై రాజ్‌భవన్‌ల ఎదుట, ఢిల్లీలోనూ కేరళ, కర్ణాటక సిఎంలు చేపట్టిన ఆందోళనలు, విజయన్ దీక్షలో ప్రతిపక్ష పార్టీలు భాగస్వామ్యమైన పరిస్థితి మోడీ ఏలుబడిలో ప్రజాస్వామ్య దుస్థితికి అద్దం పట్టేవే! గవర్నర్లు ప్రజల చేత ఎన్నికైన వారు కాదనే విషయం గుర్తెరిగితే మంచిదని, ఏళ్ల తరబడి నాన్చొద్దని సుప్రీంకోర్టు మందలించినా బిల్లులను నిరవధికంగా తొక్కిపెట్టే అధికారం ఎవరిచ్చారని నిలదీసినా గవర్నర్ల వైఖరిలో మార్పు రాకపోవడానికి మోడీ సర్కారు అప్రజాస్వామిక పోకడే కారణం. ప్రజాస్వామ్య వ్యవస్థలో అసలైన అధికారాలు ప్రజలెన్నుకున్న ప్రభుత్వాల చేతుల్లో ఉండాలన్న కనీస స్పృహ కొరవడి రాష్ట్ర ప్రభుత్వాలను కీలుబొమ్మలు చేయాలనుకున్న తీరుకు ఇప్పటికైనా స్వస్తిపలకాలి.

## స్మార్ట్ వ్యవసాయంతో అధిక లాభాలు




వ్యవసాయ క్షేత్రంలో నీరుపెట్టాలంటే ఇంటి నుండి లేదా మనం ఎక్కడ ఉన్నా కూడా మోటర్ వేసి నీరు పెట్టవచ్చు. మందు కొట్టాలన్నా మనం ఎక్కడో ఉండి కూడా ఆపరేట్ చేయవచ్చు. ఇలా మన మొబైల్లో సాఫ్ట్‌వేర్‌ను డౌన్‌లోడ్ చేసుకుని డిజిటల్ వ్యవసాయం చేస్తూ అనేక లాభాలను రైతులు అర్జిస్తున్నారు. వివిధ పంటలకు మందులను పిచికారి చేయడం, నీరు కట్టడం, ఔషధాలను వేయడం, వరినాటు నాటడం, కలుపు తీయడం, పాలు పితకడం వంటి వాటిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అతి సులభంగా చేస్తున్నారు రైతులు. ప్రపంచంలో నేడు అత్యంత ముఖ్యమైన సమస్య ఆహార సరఫరా. గత 35 ఏళ్లలో జనాభా పెరుగుదల రేటు కంటే ఆహార డిమాండ్ రెండింతలు పెరిగింది. వాస్తవానికి ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ నివేదిక ప్రకారం ప్రపంచ జనాభాలో దాదాపు 10% లేదా 815 మిలియన్ల మంది ప్రజలు పోషకాహార లోపంతో ఉన్నారు. చురుకైన, ఆరోగ్యకరమైన జీవితాలను గడపడానికి తగినంత ఆహారం లేదు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం విస్తృతమైంది. రైతులకు అనేక విధాలుగా సహాయం చేసింది. మెరుగైన సాంకేతికతలను స్వీకరించడం వల్ల పంటల ఉత్పత్తి, ఉత్పాదకత పెరిగింది. ఇది ఉత్పత్తి ఖర్చును తగ్గించడంలో కూడా సహాయపడింది. ఆధునిక సాంకేతికతను వ్యవసాయంలో ఉపయోగించడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుంది. సాంకేతికత వినియోగం కూడా వ్యవసాయ ప్రక్రియను సులభతరం చేసింది. వ్యవసాయ సాంకేతికత వేల సంవత్సరాల నాటిది. ఏదిఏమైనప్పటికీ మెరుగైన ప్రణాళిక, చురుకైన నిర్వహణ ద్వారా పంట దిగుబడిని పెంచడానికి వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం దీని ప్రాథమిక దృష్టి. మరింత సమర్థవంతమైన, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయంలో అధునాతన సాంకేతికత నేటి వ్యవసాయ వ్యాపారంలో రైతులు అభివృద్ధి చెందడానికి సహాయపడుతుంది. యంత్రాలు, ఉపగ్రహ చిత్రాలు లేదా ప్రత్యేక వ్యవసాయ సాఫ్ట్‌వేర్‌తో క్షేత్ర ఉత్పాదకతను పర్యవేక్షించడం వంటి పంట భ్రమణం, కొత్త వ్యవసాయ సాంకేతికతలు వంటి సమయ -పరీక్షా పద్ధతులు వ్యవసాయం సాధ్యతకు దోహదం చేస్తాయి. వ్యవసాయ ఉత్పత్తిని మెరుగుపరిచే విస్తృత పరికరాలు వున్నాయి. వాటిలో వాహనాలు, రోబోటిక్స్, కంప్యూటర్లు, ఉపగ్రహాలు, డ్రోన్లు, మొబైల్ పరికరాలు, సాఫ్ట్‌వేర్ ఉన్నాయి. వ్యవసాయంలో బిగ్‌డేటా అనలిటిక్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించడం కూడా వ్యవసాయ రంగం సాంకేతిక పురోగతిగా చెప్పవచ్చు. ప్రతి సంవత్సరం కొత్త కొత్త వ్యవసాయ ఆవిష్కరణలు జరుగుతున్నాయి. అగ్రి బిజినెస్ ఆధునీకరించడం, అభివృద్ధి చెందడం కొనసాగిస్తున్నందున, వ్యవసాయ, ఆహార ఉత్పత్తి దారులు, సాంకేతిక నిర్వాహకులు తాజా సాంకేతిక ప్రమాణాలతో రూపొందించడం జరుగుతున్నది. ఆధునాతన సాంకేతికతలు జంతువుల పెంపకం, సంరక్షణను మెరుగుపరచడానికి, అలాగే వ్యవసాయ నిర్వహణ, మొత్తం ఉత్పాదకతను ఆప్టిమైజ్ చేయడానికి సెన్సార్లు, డేటా, ప్రాసెసింగ్ అల్గారిథమ్‌లను ఉపయోగించడానికి రైతులు ఉత్సాహం చూపుతున్నారు. రిమోట్ మానిటరింగ్ టెక్నాలజీలు గతంలో కంటే జంతువుల ఆరోగ్యం, సంక్షేమంపై మరింత డేటాను అందిస్తాయి. 20 వ శతాబ్దంలో సింథటిక్ ఎరువులు, పురుగుమందుల అభివృద్ధితో సహా వ్యవసాయ సాంకేతికతలలో పెద్ద పురోగతి కనిపించింది. పురుగు మందుల వైమానిక వినియోగానికి భారీ -ఉత్పత్తి ట్రాక్టర్లు, వ్యవసాయ విమానాలతో సహా కొత్త వ్యవసాయ యంత్రాలు ఉన్నాయి. ఇటీవలి పురోగతులలో వ్యవసాయ ప్లాస్టిక్‌లు, జన్యుపరంగామార్పు చెందిన పంటలు, మెరుగైన బిందుసేద్యం, సమీకృత తెగులు నిర్వహణ, హైడ్రోపోనిక్స్, ఆక్వాపోనిక్స్, ఏరోపోనిక్స్ వంటి నేలలేని వ్యవసాయ పద్ధతులు ఉన్నాయి. 21వ శతాబ్దపు మొదటి దశాబ్దాలలో సమాచార సాంకేతికతలు వ్యవసాయానికి ఎక్కువగా వర్తింపజేయబడ్డాయి. ఆధునిక వ్యవసాయ సాంకేతికతలతో పొలాలకు సాధికారత కల్పించడం జరుగుతున్నది. లేజర్ ల్యాండ్ లెవలింగ్, రోబోటిక్ రైతులు, పంటలు, నేలకోసం అధునాతన సెన్సార్లు, ఆప్టిమైజ్డ్ లైట్ మేనేజ్‌మెంట్, ఐసొబుస్ టెక్నాలజీ, ఎఐ ద్వారా వాతావరణం, వాతావరణ అంచనా, డ్రిప్‌లు, మల్చింగ్ వంటి వాటిని విరివిగా వాడుతున్నారు. పంట ఉత్పత్తి ప్రధానంగా భూసార పరీక్ష, నిర్దిష్ట ప్రదేశంలో వాతావరణం ద్వారా నిర్ణయించబడుతుంది. వ్యవసాయ డిజిటలైజేషన్ వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తోంది, పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి వేగం పుంజుకుంది. విజయవంతమైన సాగుచక్రాన్ని నిర్ధారించడానికి వివిధ వాటాదారులు, రైతుల మధ్య సహకారాన్ని ఎనేబుల్ చేయడానికి వ్యవసాయం డిజిటలైజేషన్ అంతర్భాగంగా మారింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించే రైతులు అధిక దిగుబడి, లాభదాయకతతో సహా గణనీయమైన ప్రయోజనాలను అనుభవించడానికి సిద్ధంగా ఉన్నారు. సకాలంలో ఖచ్చితమైన సమాచారాన్ని యాక్సెస్ చేయడం ద్వారా వారు మెరుగైన ఫలితాలకు దోహదపడే మరింత ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోగలరు. డిజిటల్ వ్యవసాయం అంటే వ్యవసాయంలో డేటా ఎకోసిస్టమ్‌లు, సాంకేతిక పరిజ్ఞానం, డిజిటలైజేషన్‌ను ఉపయోగించడం.దీని ద్వారా వ్యవసాయాన్ని లాభదాయకంగా, స్థిరం గా, సమర్ధవంతంగా చేయవచ్చు. డిజిటల్ వ్యవసాయం వల్ల వ్యవసాయ సామర్థ్యం పెరుగుతుంది, దిగుబడులు పెరుగుతాయి, పర్యావరణ ప్రభావం తగ్గుతుంది. వ్యవసాయంలో పెరుగుతున్న ఖర్చులను తగ్గించడం, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయం చేయడం, కార్మికుల కొరతను తగ్గించడం, వనరులను సమర్ధవంతంగా వినియోగించడం, గ్రామీణాభివృద్ధికి సహాయపడడం వంటివి సాంకేతిక డిజిటల్ వ్యవసాయం లక్ష్యాలుగా చెప్పవచ్చు.

## అవినీతి కూపం.. ఆప్‌కు శాపం



అవినీతికి వ్యతిరేకంగా జన్‌లోక్‌పాల్ వ్యవస్థను తీసుకురావాలని గాంధేయవాది అన్నా హజారే 2011లో దీక్ష సాగించినప్పుడు ఆ ఉద్యమంతో ఎదిగిన ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ ఈసారి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోవడం చారిత్రక పరిణామం. ఆనాడు అవినీతి వ్యతిరేక ఉద్యమం వల్లనే కేజ్రీవాల్‌కు విపరీతమైన క్రేజీ వచ్చింది. అధికార వ్యవస్థలో వేళ్లూనుకుపోయిన అవినీతి, లంచగొండితనాన్ని భరించలేకపోయిన ఢిల్లీ ప్రజలకు ఆప్ ఒక ఆశాకిరణంగా కనిపించింది. ఆమ్‌ఆద్మీ పార్టీ ఏర్పాటైన కొద్ది నెలల్లోనే 2013 లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగినప్పుడు కాంగ్రెస్‌కు ఉన్న ఓటు బ్యాంకు చాలా వరకు ఆప్‌కు మళ్లింది. ఆ ఎన్నికల్లో మొత్తం 70 స్థానాల్లో కాంగ్రెస్ 8 స్థానాలతో సరిపెట్టుకోగా, ఆప్ 28 స్థానాలను సాధించి కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగింది. కొద్ది కాలానికే ప్రభుత్వం పడిపోవడంతో 2015లో ఎన్నికల్లో ఏకంగా 67 సీట్లు సాధించుకుని ప్రధాన రాజకీయ పక్షాలకు ఆశ్చర్యం కలిగించింది. 2020లో 62 సీట్లు గెలుచు కోగలిగింది. ఢిల్లీ అంటే ఆమ్‌ఆద్మీకి కోటగా కేజ్రీవాల్ మార్చినప్పటికీ మూడోసారి ముఖ్యమంత్రిగా ఉన్న పదవీకాలంలోనే ఆప్‌సర్కారు అవినీతి ఊబిలో కూరుకు పోయింది. అవినీతి మరకలు, కుంభకోణాలు ఆప్ పార్టీ పాలిట శాపంగా మారాయి. మరోసారి ఎలాగైనా ప్రజలు తనను గెలిపిస్తారన్న ధీమాతో కేజ్రీవాల్ ఉన్న తరుణంలో తానే ఓటమిపాలవ్వడం జీర్ణించుకోలేని విషయం. ఈ పరిస్థితిని ఎగ్జిట్ పోల్స్ ముందుగానే అంచనా వేశాయి. ఇటీవల సీ వోటరు సర్వే కూడా ఆప్ సర్కారుపై 43.9 శాతం మంది ఆగ్రహంతో ఉన్నారని, ప్రభుత్వం మారాలనుకుంటున్నారని వెల్లడించింది. మరో 10.9 శాతం మంది కూడా అసంతృప్తితో ఉన్నారని పేర్కొంది. మొత్తం మీద 55 శాతం మంది ఆప్ సర్కారుపై అసంతృప్తిగా ఉన్నారని తేల్చింది. దీని ప్రకారమే ఇప్పుడు ఫలితాలు వెలువడడం గమనార్హం. ఢిల్లీ ఓటర్ల సంఖ్య 1.55 కోట్లు. వీరిలో 67 శాతం మంది మధ్యతరగతి వారే. వారి మనస్తత్వంలో మార్పు వచ్చింది. బడ్జెట్‌లో ఆదాయం పన్ను మినహాయింపు ద్వారా ఢిల్లీలోని మధ్యతరగతిని బిజెపి ఆకట్టుకోగలిగిందని చెబుతున్నారు. బిజెపి 'వికసిత్ ఢిల్లీ సంకల్ప్ పత్ర' మేనిఫెస్టో మంత్రం ఢిల్లీ ఓటర్లపై పనిచేసిందని అంటున్నారు. 1998 నుంచి ఢిల్లీలో అధికారంలో లేకపోవడంతో ఈసారి ఎలాగైనా ఢిల్లీ కోటలో పాగా వేయాలని ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డాతో సహా కమలనాథులు సర్వశక్తులూ ఒడ్డారు. కేజ్రీవాల్, సిసోడియా, సత్యేంద్ర జైన్ తదితర ఆప్ నేతలను దోషులుగా ఓటర్ల ముందు ముద్ర వేయించారు. కేజ్రీవాల్ సర్కారు గత పదేళ్లలో విద్య, వైద్య రంగాల్లో అనేక వినూత్న పథకాలను అమలు చేయడంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ఆకర్షణలతో ప్రజలను ఆకట్టుకోగలిగింది. ప్రజాపాలనలో ఆమ్‌ఆద్మీ పాలన ఓ ప్రత్యేక నమూనాగా విస్తృత ప్రచారం కల్పించిన ఆప్ సర్కారు అవినీతి ఆరోపణల ఊబిలో కూరుకుపోవడంతో ప్రతిష్ఠ మసకబారింది. ఢిల్లీలో ప్రజలు కలుషిత నీరు, రోడ్ల అధ్వానంపై తీవ్ర అసంతృప్తి చెందుతుండడంతో యమునా నది నీటిని హర్యానా ప్రభుత్వం విషంగా మార్చి సరఫరా చేస్తుందని ప్రచారం సాగించారు. కానీ ఈ ప్రచారం పనిచేయలేదు. ప్రధాని మోడీ తాను ఆ నీటినే తాగుతానని ప్రచారంలో స్పష్టం చేశారు. హర్యానా సిఎం సైనీ కూడా ఆ నీటిని తాగి చూపించడంతో కేజ్రీవాల్ ఆరోపణలకు నమ్మకం లేకుండా పోయింది. మూడేళ్ల క్రితం కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ సర్కారు తీసుకొచ్చిన నూతన మద్యం విధానంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 2026 కోట్ల భారీ నష్టం వాటిల్లిందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) తన నివేదికలో బయటపెట్టడం ఆప్‌కు తీరని ఇబ్బంది తెచ్చిపెట్టింది. దీనికి తోడు ఢిల్లీ సిఎం అధికార నివాసం శీష్ మహల్‌కు దాదాపు 33 కోట్ల రూపాయల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్టు కాగ్ నివేదిక వెల్లడించింది. ఇవన్నీ కేజ్రీవాల్ పాలనను ఎండగట్టడానికి బిజెపితో పాటు ఇతర విపక్షాలకు ఆయుధాలుగా ఉపయోగపడ్డాయి. విద్యావంతులైన ఓటర్లు ఈ అవినీతిని మనసులో పెట్టుకుని కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో కూడా కేజ్రీవాల్ జైలు నుంచి వచ్చి ప్రచారం చేసినా ఢిల్లీలో ఒక్కచోట కూడా ఆప్ అభ్యర్థిని గెలిపించలేకపోయారు. పంజాబ్‌లో ఆప్ మూడు స్థానాలకే పరిమితం కాగా, హర్యానాలో కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోయింది. అప్పటికే కేజ్రీవాల్ ప్రతిష్ఠ మసకబారిందన్న విశ్లేషణలు బయటపడ్డాయి. కేజ్రీవాల్, సిసోడియా, సత్యేంద్ర జైన్ తదితరులు జైలుకు వెళ్లి వచ్చి ప్రజల సానుభూతి పొందడానికి ఎంతగానో ప్రయత్నించారు. కేంద్రంలోని కమలనాథుల కుట్రవల్లనే తమపై కేసులు బనాయించి జైళ్లకు తరలించారని చెప్పుకొచ్చారు. అయినా ఓటర్ల సానుభూతి పొందలేకపోయారు. ఎన్నికల ముందు ఏడుగురు ఎంఎల్‌ఎలు ఆప్‌కు గుడ్‌బై చెప్పడం గట్టి ఎదురు దెబ్బతగిలింది. ఆప్ ఎంఎల్‌ఎ అభ్యర్థులకు ఎరవేసి, తమ పార్టీని అస్థిరపరిచేందుకు బిజెపి 'ఆపరేషన్ లోటస్' కు కుట్ర పన్నుతోందని కేజ్రీవాల్ ఆరోపణలు గుప్పించడం తీవ్ర రాద్ధాంతానికి దారి తీసింది. పలువురు ఎంఎల్‌ఎ అభ్యర్థులకు ఫోన్ కాల్స్ చేసి రూ.15 కోట్లు ఇప్పిస్తామని ఆశపెట్టినట్టు కేజ్రీవాల్, సహచర నేతలు ఆరోపించడం చివరకు ఎసిబి విచారణకు దారి తీసింది. ఒకప్పుడు హ్యాట్రిక్ విజయాలతో ఢిల్లీ రాష్ట్ర పీఠంపై కూర్చున్న కాంగ్రెస్ ఇప్పుడు ఆ పార్టీ ఉనికే ప్రశ్నార్థకంగా మారింది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com